ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
కరీంనగర్ సిరిసిల్ల పెద్దపల్లి జగిత్యాల నిర్మల్
ఆదిలాబాద్ మంచిర్యాల నిజామాబాద్ కామారెడ్డి
బుధవారం | 19 | ఫిబ్రవరి | 2025
పేజీలు 8

# యూరియా కొరతతో ఇబ్బందులు



**ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధిః** కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం పోలంపల్లి గ్రామంలోని గట్టుదుద్దెనపల్లి సహకార సంఘం బ్రాంచి ద్వారా సరిపడా యూరియా బస్తాలు లేక రైతులు నానా ఇబ్బందులు పడుతున్నారు. డిమాండ్ మేరకు రైతులకు సరఫరా చేయడంలో ఈ సహకార సంఘం పూర్తిగా విఫలమైందని తిమ్మాపూర్ సిపిఐ మండల కార్యదర్శిబోయిని తిరుపతి ఆరోపించారు. సొసైటీలో రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను గమనించిన ఆయన మాట్లాడుతూ రైతులకు ఏ మేరకు యూరియా అవసరం ఉంటాయో కనీస అవగాహన లేకుండా సరిపడా దిగుమతులు చేసుకోకుండా ఇబ్బందులకు గురిచేస్తున్నారని వాపోయారు. మల్లాపూర్, పోలంపల్లి, నర్సింగాపూర్, చింతగుట్ట, దుద్దెనపల్లి గ్రామాల రైతులు ఈ సహకార సంఘాన్ని నమ్ముకుని ఫర్టిలైజర్స్ కొనుగోలు చేస్తుంటారని, కానీ సొసైటీ రైతులకు పూర్తిస్థాయిలో న్యాయం చేయలేని పాలకవర్గానికి ఆరు నెలల పొడిగింపు అవసమా? అని రైతులు తీవ్రస్థాయిలో మండిపడుతున్నారని పేర్కొన్నారు. ప్రత్యేక విజిలెన్స్ విభాగాన్ని ఏర్పాటు చేసి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

# నరేందర్‌రెడ్డికి సంపూర్ణ మద్దతు

## - సిపిఐ జిల్లా కార్యదర్శి మర్రివెంకటస్వామి



మెయిన్‌లో..

# మండలాల్లో సమర్ధవంతంగా నిర్దేశిత పనులు


మెయిన్‌లో..

# క్రీడలతోనే వికాసం



**ప్రజాపక్షం /జగిత్యాల రూరల్ :** జగిత్యాల పట్టణంలోని గోవిందుపల్లె, విద్యానగర్ గౌతమ హై స్కూల్ విద్యార్థులకు మంగళవారం ఎడ్ల అంగడి రామాలయం ప్రాంగణంలో వార్షిక స్పోర్ట్స్ మీట్ నిర్వహించారు. ముఖ్య అతిథిగా జగిత్యాల మండల విద్యాధికారి వాసం భీమయ్య పావురాన్ని ఎగురవేసి, స్కూల్ చైర్మన్ కంది కైలాసం స్పోర్ట్స్ జెండాను ఎగుర వేయగా, రాష్ట్ర స్థాయిలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులచే క్రీడా జ్యోతిని వెలిగించి క్రీడలను ప్రారంభించారు. మండల విద్యాధికారి మాట్లాడుతూ క్రీడల వలన విద్యార్థులు మానసికంగా, శారీరకంగా దృఢంగా ఉంటారని అన్నా రు. కంది కైలాసం మాట్లాడుతూ విద్యార్థుల్లో ప్రతిభను వెలికితీస్తూ క్రీడల్లో ప్రోత్సహిస్తున్నట్టు తెలిపారు.ఆలయ కమిటీ మెంబర్లు అశోక్‌రావు, వెంకట్ రావు, విఠలయ్య, చిరంజీవి, నర్సింగరావు, మురళీ మనోహర్ చారీ, బిజేపి పట్టణ అధ్యక్షులు కొక్కు గంగాధర్, తపస్ ఉపాధ్యాయ సంఘ నాయకులు వోడ్నాల రాజశేఖర్, స్కూల్ చైర్మన్ కంది కైలాసం, పాఠశాల కరస్పాండెంట్ కంది అన్నపూర్ణ కైలాసం, స్కూల్ సిబ్బంది కవిత ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

# మహా శివరాత్రికి సిఎం రేవంత్‌కు ఆహ్వానం


వివరాలు 4లో..

# కబ్జా కోరల్లో ప్రభుత్వ స్థలం



**ప్రజాపక్షం/చెన్నూరు టౌన్ :** చెన్నూరు పరిధిలో అక్రమార్కుల ఆగడాలు రోజు రోజుకు పెరిగిపోతున్నాయి, దీని వల్ల ప్రభుత్వ స్థలాలకు రక్షణ లేకుండా పోతుంది. పట్టణ కేంద్రంలోని చెన్నూరు శివారు సర్వే నెం. 863లో గల 2 ఎకరాల 10 గుంటల ప్రభుత్వ స్థలాన్ని మంగళవారం రోజున పట్టణానికి చెందిన కొందరు వ్యక్తులు కంచె వేసి కబ్జా చేసే ప్రయత్నం చేశారు. విషయం తెలుసుకున్న పలువురు విలేకరులు సంఘటనా స్థలానికి చేరుకుంటుండగా, అక్రమార్కులు అక్కడి నుండి జారుకున్నారు. విలేకరులు, స్థానికులు ఆరోపిస్తున్న

మిగతా 4లో..

# ఎన్ఎంఎంఎస్ఎస్ పరీక్షలో అవకతవకలు!



**ప్రజాపక్షం/నిర్మల్ ప్రతినిధి :** కేంద్ర ప్రభుత్వం ఒక మంచి సదుద్దేశంతో చదువులో రాణిస్తున్న విద్యార్థులకు ఆర్థిక సమస్యలు అడ్డు రాకుండా ముందుకు వెళ్లాలని జాతీయస్థాయిలో ఎన్.ఎం.ఎం.ఎస్.ఎస్(నేషనల్ మీన్స్ కమ్ మెరిట్) స్కాలర్షిప్ ఎగ్జామినేషన్ నిర్వహిస్తుంది.ప్రతి ఏటా దేశవ్యాప్తంగా నిర్వహించే ఈ పరీక్ష లో మెరిట్ సాధించిన విద్యార్థులకు నాలుగు సంవత్సరాలకు,గాను ప్రతి సంవత్సరం రూ.12 వేల చొప్పున ఆ విద్యార్థుల కు స్కాలర్షిప్ రూపేణా అందజేస్తుంది.ఈ పరీక్షకు ఉన్నత పాఠశాలలో చదివే 8వ తరగతి విద్యార్థులు మాత్రమే అర్హులు,ప్రభుత్వాల లక్ష్యాలు ఉన్నతమైనవే,కానైతే క్రింది స్థాయిలో పరీక్షల నిర్వహణ క్రమంలో జరుగుతున్న లోపాలంటారా.వక్రమార్గాలంటారా..! కానీ నిర్మల్ జిల్లాలో ఈ ఉపకార వేతనాలకు 68 మంది విద్యార్థులు ఎంపిక కావడం సంతోషదాయకమే.ఇంతవరకు బాగానే ఉంది.జిల్లాలోని ఐదు పరీక్ష కేంద్రాల

మిగతా 4లో..

## అధైర్యపడవద్దు.. అండగా ఉంటాం...

**ప్రజాపక్షం/మంథని:** అధైర్యపడవద్దు..అండగా ఉంటామని రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ఇనుముల కుటుంబానికి భరోసా ఇచ్చారు. గత ఆరు రోజుల క్రితం మంథనికి చెందిన రిటైర్డ్ ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ ఇనుముల శంకరయ్య మృతి చెందగా సోమవారం రాత్రి ఆయన కుటుంబాన్ని మంత్రి పరామర్శించారు. మృతుడు శంకరయ్య చిత్రపటానికి పూలు వేసి నివాళులు అర్పించిన మంత్రి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. శంకరయ్య మృతికిగల కారణాలను ఆయన కుమారుడు మాజీ ఉప సర్పంచ్, హైకోర్టు న్యాయవాది ఇనుముల సతీష్‌ను అడిగి తెలుసుకుని ధైర్యంగా ఉండాలని తాము అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. మంత్రి వెంట మండల పార్టీ అధ్యక్షుడు ఐలి ప్రసాద్, నాయకులు పోలు శివ, ఆకుల కిరణ్, మూల పురుషోత్తంరెడ్డి, తదితరులు ఉన్నారు.

## శివనాగపురిలో బోయలింగ పునః ప్రతిష్టాపనోత్సవాలు

**ప్రజాపక్షం/మంథని:**మంథని మున్సిపల్‌పరిధిలో పోచమ్మవాడలో పూర్వం ప్రతిష్టించిన బోయలింగ జీర్ణోద్ధరణ, పునఃప్రతిష్టాపన ఉత్సవాలు ఈ నెల 20, 21న నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు, ఆలయ కమిటి సభ్యులు తెలిపారు. పోచమ్మవాడలోని శివ నాగేంద్ర ఆలయం వద్దగల బోయ లింగం కిందికి కూరుకుపోయింది. గ్రామ పురోహితులు దుద్దిళ్ల మారుతిశర్మ, మంత్రపురి వైదిక బృందం ఆధ్వర్యంలో ఈ నెల 20, 21న రెండు రోజుల పాటు బోయలింగ జీర్ణోద్ధరణ, పునఃప్రతిష్టాపన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

## వార్షిక స్పోర్ట్స్ మీట్

**ప్రజాపక్షం/జగిత్యాల టౌన్:** జగిత్యాల పట్టణంలోని గోవిందుపల్లి విద్యాగర్ గౌతమ హై స్కూల్ విద్యార్థులకు ఎల్ల అంగడి రామాలయ ప్రాంగణంలో వార్షిక స్పోర్ట్స్ మీట్ నిర్వహించగా , ముఖ్యఅతిథిగా మండల విద్యాధికారి వాసం భీమయ్య హాజరయ్యి పావురాన్ని ఎగురవేశారు. పాఠశాల చైర్మన్ కంది కైలాసం స్పోర్ట్స్ జెండను ఎగుర వేయగా రాష్ట్ర స్థాయిలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులచే క్రీడా జ్యోతిని వెలిగించి లాంఛనంగా క్రీడలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ క్రీడలు వలన విద్యార్థులు మానసీకంగా శారీరకంగా ధృడంగా ఉంటారని , మెదడు చురుగ్గుగా పనిచేసి చదవులో రాణిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ మెంబర్లు అశోక్ రావు, వెంకట్‌రావు, విఠలయ్య, చిరంజీవి, నర్సింగరావు, మురళీ మనోహర్‌చారీ, డీపీఇబి బీజెపి పట్టణ అధ్యక్షులు కొక్కు గంగాధర్, తపస్ ఉపాధ్యాయ సంఘ నాయకులు వోద్నాల రాజశేఖర్, పాఠశాల కరస్పాండెంట్ కంది అన్నపూర్ణ కైలాసం, పాఠశాల సిబ్బంది కవి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి సాయం

**ప్రజాపక్షం/వెల్గటూర్:** జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం పడకల్‌కి చెందిన వడుకాపురం శ్రీనివాస్ తొమ్మిది నెలల క్రితం మృతి చెందారు. ఆ కుటుంబానికి దాన కర్ణుడు పొనుగోటి శ్రీనివాస్ రావు 5 వేల రూపాయలు ఆర్థిక సహాయం పంపించారు. గ్రామానికి చెందిన పోలాడి కిషన్‌రావు 2 వేల, పేరాల శ్రీపతిరావు, తూకుంట్ల వసంతరావు, బద్దెనపల్లి లచ్చయ్య, గాదె విజయ్‌కుమార్ , కంది విష్ణు అందరు కలిసి వెయ్యి రూపాయలు పోగు చేశారు. మృతుడి ప్రథమ వర్ధంతి సందర్భంగా మంగళవారం వడకాపురం అశోక్, వడకాపురం అంజయ్య, వడాకపురం లక్ష్మణ్, కంది విష్ణు చేతుల మీదుగా మృతుడి తల్లి జెన్నమ్మ, భార్య శ్యామలకు నగదు అందించి ఆదుకున్నారు.

# కాంగ్రెస్ అభ్యర్ధిని భారీ మెజారిటీతో గెలిపించాలి



**ప్రజాపక్షం /ధర్మపురి :** పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేస్తున్న కాంగ్రెస్ అభ్యర్థి నరేందర్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ధర్మపురి ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. మండలంలోని జైనా, దొంతాపూర్, ఆరెపల్లి గ్రామాల్లో మంగళవారం నరేందర్ రెడ్డి గెలుపుకోసం ఇంటింటా ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా విప్ మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వ హాయాంలో నిరుద్యోగులను పట్టించుకున్న పాపాన పోలేదని కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన ఏడాదిలోనే 50వేలకు పైగా ఉద్యోగాలను భర్తీ చేయడం జరిగిందని పట్టభద్రులైన యువతీ, యువకులు ఒక్కసారి ఆలోచించి కాంగ్రెస్ అభ్యర్థి నరేందర్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎస్. దినేష్, చీపిరిశెట్టి రాజేష్, రాందేని మొగిలి తదితరులు ఉన్నారు.

## కాంట్రాక్టు కార్మికుల సమ్మెకు ఎఐటియుసి మద్దతు



**ప్రజాపక్షం/పెద్దపల్లిప్రతినిధి :** రామగుండం రీజియన్ పరిధిలోని ఓపెన్ కాస్ట్ లలో ఉన్న ఓ.బి కాంట్రాక్టు కంపెనీల్లో పని చేస్తున్న కాంట్రాక్టు కార్మికులు గత మూడు రోజులుగా తమ న్యాయమైన డిమాండ్ ల సాధన కోసం సమ్మె చేస్తున్నారని వారి సమ్మెకు సింగరేణి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి మద్దతు తెలుపుతుందని ఆ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు బుర్ర తిరుపతి ఒక ప్రకటన లో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలనలో భాగంగా కాంట్రాక్ట్ కార్మికులకు హైపవర్ కమిటీ వేతనాలు గాని, 22 జీవో ప్రకారం వేతనాల హామీని నెరవేర్చాలని కాంట్రాక్ట్ కార్మికుల న్యాయమైన డిమాండ్లను స్థానిక రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కాన్సింగ్ గారు చొరవ తీసుకొని కార్మికులకు న్యాయం చేయాలని ఏఐటియుసి పక్షాన కోరుతున్నామని లేనిచో సింగరేణి యాజమాన్యంపై ప్రత్యక్ష పోరాటాలకు ఏఐటియుసి యూనియన్ సిద్ధమవుతుందని ఆయన పేర్కొన్నారు.వారి సమస్యల పరిష్కారం కోసం యాజమాన్యం మరియు ఓ.బి కాంట్రాక్టు కంపేనీలు చొరవ తీసుకుని సమ్మెకు ముగింపు పలకాలని ఆయన కోరారు.

## ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో పోస్టుకార్డు ఉద్యమం



**ప్రజాపక్షం/రామగిరి :** తెలంగాణ ఉద్యమ ఫోరం వ్యవస్థాపక అధ్యక్షులు సీమ శ్రీనివాస్ ఆదేశాల మేరకు పెద్దపెల్లి జిల్లా రామగిరి మండలం సెంటినరీ కాలనీలో మంగళవారం పోస్ట్ కార్డు ఉద్యమం చేపట్టారు.తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి ఉత్తరాల ద్వారా ఉద్యమకారులకు ఎలక్షన్ ముందు ఇచ్చిన హామీలు నిలబెట్టుకోవాలని ఉత్తరాల ద్వారా సందేశం పంపడం జరిగింది. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు తెలంగాణ ఉద్యమకారులకు 250 గజాల ఇంటి స్థలం అలాగే ఇల్లు కట్టుకోవడానికి 10 లక్షల రూపాయలు జార్ఖండ్లో ఇస్తున్నట్టుగా పెన్షన్ స్వాతంత్ర సమయోధులకు ఇచ్చినటువంటి అన్ని రకాల గుర్తింపును తెలంగాణ ఉద్యమకారులకు ఇవ్వాలని నామినేటెడ్ పదవులు ఇవ్వాలని ఈ ఉత్తరంలో కోరడమైనది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర మహిళ విభాగం రాష్ట్ర అధ్యక్షురాలు పోతుజ్యోతి రెడ్డి,రాష్ట్ర ఉపాధ్యక్షులు నూనె రాజేశం , రాష్ట్ర కార్యదర్శి కదర కళాధర్ రెడ్డి, ఉత్తర తెలంగాణ కన్వీనర్ బత్తుల శంకర్ , పెద్దపల్లి జిల్లా వైస్ ప్రెసిడెంట్ సిరివెరి సుధాకర్,రామగిరి మండల అధ్యక్షురాలు నూనె మల్లేశ్వరి,రామగిరిమండల వైస్ ప్రెసిడెంట్ కొలిపాక రాజలక్ష్మి ,కీర్తి, లక్ష్మీ నారాయణ పాల్గొన్నారు.

## ఎన్ని కుట్రలు చేసినా సర్కార్‌ను నిలదీస్తాం

**ప్రజాపక్షం/మంథని:**కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలు, పథకాలు అమలు చేసే వరకు రేవంత్‌రెడ్డి సర్కార్‌ను, మంథని ఎమ్మెల్యే అరాచకాలను నిలదీస్తామని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అన్నారు. పరకాల సబ్ జైలులో ఉన్న మహాదేవ్‌పూర్ మండలం కాళేశ్వరం బీఆర్ఎస్ పార్టీ నాయకులు మోహన్‌రెడ్డి, పవన్‌లను ఆయన పరామర్శించారు. అనంతరం జైలు బయట మీడియాతో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నించకుండా బీఆర్ఎస్ పార్టీ నాయకులను బెదిరింపులకు గురి చేస్తూ జైల్లకు పంపిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎంత మందిని జైలుకు పంపినా, ఎన్ని కుట్రలు చేసినా ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతామని ఆయన ఈ సందర్భంగా స్పష్టం చేశారు. ప్రభుత్వాన్ని సక్రమంగా నడుపడం చేతకాకనే బీఆర్ఎస్‌నాయకులపై కేసులు పెడుతున్నారని ఆసహనం వ్యక్తం చేశారు. నాయకులు లింగంపల్లి శ్రీనివాసరావు, అన్కారి ప్రకాష్, అలీంఖాన్, మేసినేనిరవీందర్‌రావు,రాంలక్ష్మణ్, సునీల్ ఉన్నారు.

## సెల్ టవర్ పనులు నిలిపేయండి

**ప్రజాపక్షం/ముత్తారం:**పెద్దపెల్లిజిల్లా ముత్తారం మండలంలోని అడవి శ్రీరాంపూర్ గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న ఎయిర్ టెల్ సెల్ టవర్ నిర్మాణ పనులను నిలిపేయాలని డిమాండ్ చేస్తూ మంగళవారం అడవి శ్రీరాంపూర్ గ్రామ పంచాయతీ కార్యదర్శి మల్లేశ్వరికి గ్రామస్థులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ అడవి శ్రీరాంపూర్ గ్రామ పరిధిలోని వకీల్ పల్లి జననివాసాలకు ఆనుకుని నిర్మిస్తున్న సెల్ టవర్ వలన భవిష్యత్తులో అనేక అనర్థాలను ఎదుర్కోవాల్సి వస్తుందని తెలిపారు. దీని నిర్మాణం నిలిపేయాలని ఇటీవలే గ్రామస్తులు కాంగ్రెస్ పార్టీ నాయకుడు బాలాజీ కి విన్నవించుకున్నారు. అప్పటి నుండి కొంతకాలం పనులు నిలిపివేశారని చెప్పారు. కానీ తిరిగి పంచాయతీ అనుమతి కావాలంటూ నిర్మాణ దారులు దరఖాస్తు చేసుకున్నట్లు తెలిసిందని సెల్ టవర్ నిర్మాణానికి అవసరమైన నిబంధనలు ప్రకారమే అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. నిబంధనలకు విరుద్ధంగా అనుమతులు ఇవ్వరాదని కోరారు. పంచాయితీ కార్యదర్శికి కూడా అనుమతులు ఇవ్వరాదని వినతి పత్రం ఇచ్చినట్లు తెలిపారు.

## విద్యార్థులకు నిత్యావసరాలు

**ప్రజాపక్షం/రామడుగు:**మండలంలోని వెలిచాల గ్రామంలోని అనాధ శరణాలయం ప్రశాంత్ నిలయంలో మ్యాక్స్ ఫౌండేషన్ సహకారంతో రైజింగ్ సన్ యూత్ క్లబ్ ఆద్వర్యంలో పిల్లలకు అల్పాహారానికి సంబంధించిన వినియోగ వస్తువులు పంపిణీ చేశారు. కొబ్బరినూనె, హెయిర్ బ్రష్, సబ్బులు వంటి అవసరమైన వస్తువులను అందజేశారు. మ్యాక్స్ ఫౌండేషన సంస్థ ఫౌండర్ మహేష్ కుమార్ మాట్లాడుతూ సామాజిక బాధ్యతగా పిల్లలకు రూ.11వేలవిలువ గల ఆరోగ్యకరమైన అల్పాహారం అందించడం, వారి వ్యక్తిగత పరిశుభ్రతకు అవసరమైన వస్తువులను అందించమే లక్ష్యమన్నారు. యువజన అవార్డు గ్రహీత గజ్జెల అశోక్, రైజింగ్ యూత్ క్లబ్ ప్రధాన కార్యదర్శి జేరిపోతుల మహేష్, సహాయ కార్యదర్శి గజ్జెల నవీన్ కుమార్ తదితరులున్నారు.

## గుడుంబా అమ్మకందారుల బైండోవర్

**ప్రజాపక్షం/ముత్తారం:** పెద్దపల్లి జిల్లా మంథని ప్రోహిబిషన్, ఎక్సైజ్ స్టేషన్ ఎస్సై సాయి కుమార్ ఆధ్వర్యంలో నాటు సారాయి తయారీ అమ్మకం రవాణాపైన విశ్వసనీయమైన సమాచారం మేరకు ముత్తారం మండలంలోని లక్కారం,కాశిపేట సర్వారం, పోతారం, పారుపల్లి,ముత్తారం గ్రామాల్లోని అనుమానిత వ్యక్తుల ఇండ్ల వద్ద సోదాలు నిర్వహించగా లక్కరం గ్రామంలో ఒక మహిళ వ్యక్తి నాటు సారాయి అమ్మకాలు జరుపుతుండగా పట్టుకుని ఆ వ్యక్తిపై కేసు నమోదు చేసి ఆ మహిళ వద్ద ఉన్న సుమారు నాలుగు లీటర్ల నాటు సారాయిని పట్టుకోవడం జరిగిందని ఎక్సైజ్ ఎస్సై సాయికుమార్ తెలిపారు. అలాగే గతంలో జయశంకర్ భూపాలపల్లి జిల్లా మలహల్ రావు మండలం తాడిచెర్ల ప్రాంతం నుండి ముత్తారం మండలానికి నాటు సారాయి రవాణా చేస్తూ పట్టుబడిన అజ్మీర మాలతి,అజ్మీర నాయుడు ఇద్దరినీ ముత్తారం తహసిల్దార్ మధుసూదన్ రెడ్డి ఎదుట ఒక సంవత్సర కాలానికి ఒక లక్ష రూపాయల వ్యక్తిగత పూచికత్తుతో బైండోవర్ చేయడం జరిగిందని ఎక్సైజ్ ఎస్సై తెలిపారు. ఈ గుడుంబా సోదాల కార్యక్రమంలో సాయికుమార్ ఎస్సై, సిబ్బంది రాజ్ కుమార్, శ్రీనివాస్,శ్యామ్,రవి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎక్సైజ్ ఎస్ఐ సాయికుమార్ మాట్లాడుతూ పెద్దపల్లి జిల్లా ముత్తారం మండల వ్యాప్తంగా ఎవరైనా గుడుంబా అమ్మకాలు చేపట్టిన రవాణా చేసిన 8712658820 మొబైల్ నెంబర్ కి సమాచారం అందించాలని కోరారు. తమకు తెలిపిన సమాచారాన్ని గోప్యంగా ఉంచడం జరుగుతుందన్నారు.

## ఎరువుల దుకాణంలో తనిఖీలు



**ప్రజాపక్షం/ముత్తారం :**పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలంలోని లక్కారం గ్రామంలో గల ఫెర్టిలైజర్ షాపును మండల వ్యవసాయ అధికారి అనూష మంగళవారం అకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి అనూష మాట్లాడుతూ ఫెర్టిలైజర్ షాప్ లోని స్టాక్ రిజిస్టర్లు, ఎరువులు,పెస్టిసైడ్స్ పరిశీలించడం జరిగిందన్నారు. అలాగే ఫర్టిలైజర్ షాప్ అమ్మకాలపై స్టాక్ రిజిస్టర్ లో తప్పనిసరిగా సంబంధిత వివరాలు నమోదు చేయాలని, రైతులు కొనుగోలు చేసిన వాటికి బిల్లు రసీదు ఇవ్వాలని అన్నారు. ముత్తారం మండల వ్యాప్తంగా ఉన్న అన్ని విత్తనాలు,ఎరువులు, పెస్టిసైడ్స్ దుకాణాల్లో తనిఖీలు చేయడం జరుగుతుందని ఏలాంటి అవకతవకలకు పాల్పడ్డ తగు చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## ఆలయ నిర్మాణానికి రూ.25వేల విరాళం



**ప్రజాపక్షం/గంగాధర:** గంగాధర మండలం లోని నాగిరెడ్డిపూర్‌లో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ సీతారామ చంద్రస్వామి, శ్రీనాగ లింగేశ్వర స్వామి దేవాలయ నిర్మాణానికి రూ.25 వేల నగదు, రెండు ఆలయ గర్భగుడులకు ప్రధాన ద్వారాలను చొప్పదండి నియోజకవర్గ యువ జన కాంగ్రెస్ అధ్యక్షుడు వొడ్నాల యగ్నేష్ విరాళంగా అందజేశారు. మంగళవారం కరీంనగర్ లోని వారి స్వగృహంలో ఆలయ కమిటీ సభ్యులకు నగదును అందజేశారు.

## పోలీసుల కస్టడీలో భూ ఆక్రమణ నిందితులు



**ప్రజాపక్షం/కరీంనగర్‌ప్రతినిధి:** కరీంనగర్ కట్టరాంపూర్‌కు చెందిన సర్వేనెంబర్ 954లో నకిలీ ధ్రువ పత్రాలు సృష్టించి తప్పుడు హద్దులు చూపుతూ అసలు యజమాని అయిన బాధితుడి బూమిని పలువురికి విక్రయించిన ఘటనలో 13 మందిపై కేసు నమోదైన విషయం తెలిసిందే. కాగా వారిలో ప్రధాన నిందితులైన నలుగురు కరీంనగర్ మొగ్దుంపూర్‌కు చెందిన బల్మూరి రమణారావు , కరీంనగర్ గణేషనగర్‌కు చెందిన దాసరి సంజీవరెడ్డి, దాసరి బుచ్చి మల్లారెడ్డి , కరీంనగర్ క్రిస్టియన్ కాలనీకి చెందిన మొహమ్మద్ బషీర్‌లను కరీంనగర్ వన్‌టౌన్ ఇన్స్‌పెక్టర్ బి.కోటేశ్వర్ ఈ నెల 14న అరెస్టు చేసి కోర్టులో హాజరు పరిచి రిమాండు విధించగా కరీంనగర్ జైలుకు తరలించారు. అయితే ఈ కేసుకు సంబంధించి మరింత సమాచారం సేకరించేందుకు అందులో ముగ్గురు నిందితులను కరీంనగర్ మొగ్దుంపూర్ గ్రామానికి చెందిన బల్మూరి రమణారావు, కరీంనగర్ గణేష్ నగర్‌కు చెందిన దాసరి సంజీవరెడ్డి, కరీంనగర్ క్రిస్టియన్ కాలనీకి చెందిన మొహమ్మద్ బషీర్‌లను మంగళవారం ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు పోలీసు కస్టడీకి తీసుకుని నిందితుల ఇళ్లలో సోదాలు నిర్వహించి కీలక డాక్యుమెంట్లను కరీంనగర్ వన్ టౌన్ ఇన్స్‌పెక్టర్ కోటేశ్వర్,ఎస్సైరాజన్నస్వాధీనపరుచుకున్నారు.

## కుంగ్‌ఫూలో 'నరేంద్ర' విద్యార్థులకు పతకాలు

**ప్రజాపక్షం/గంగాధర:**రాజన్న సిరిసిల్ల జిల్లాలో జరిగిన రాష్ట్రస్థాయి కరాటే కుంగ్‌ఫూ పోటీలలో గంగాధర మండలం లక్ష్మి దేవిపల్లిలోని నరేంద్ర విద్యాలయం విధ్యార్థులు బంగారు పతకాలు సాధించినట్లు పాఠశాల ప్రిన్సిపాల్ గంగాధర రాజేశం తెలిపారు. సిరిసిల్ల జిల్లాలో జరిగిన స్పార్క్ కుంగ్‌ఫూ అకాడమీ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో నిర్వహించిన కరాటే పోటీలలో వివిధ పాఠశాలలకు చెందిన విధ్యార్థులు పాల్గొనగా ఇందులో నరేంద్ర విద్యాలయం నుంచి ఆరవ తరగతి విధ్యార్థులు ఎస్.నందిత్, పి.తేజ గోల్డ్‌మెడల్ సాధించగా ఎ.ఆశీస్ కాంస్య పతకం సాధించినట్లు పేర్కొన్నారు.

# పూజారికి నకిలీ విలేకరి టోకరా!

### గోడు వెళ్లబోసుకున్న పూజారి వైరాగ్యపు రాజమల్లయ్య



**ప్రజాపక్షం/శంకరపట్నం:** కరీంనగర్ జిల్లా మానకొండూర్ మండలం పచ్చునూర్ గ్రామానికి చెందిన పూజారి వైరాగ్యపు రాజమల్లయ్యకు ఒక ఎకరం భూమి పట్టా చేపిస్తానని, ఎస్సారెస్పీ భూమి నష్టపరిహారం కింద రూ.96 లక్షలు ఇప్పిస్తానని రూ.31 లక్షలు టోకరా వేసి నకిలీ విలేకరి ఉదంతం మంగళవారం వెలుగు చూసింది. శంకరపట్నం మండలం కేశవపట్నంలో మంగళ వారం బాదిత పూజారి వైరాగ్యపు రాజమల్లయ్య విలేకరులతో గోడు వెల్లబోసుకున్నారు. శంకరపట్నం మండ లం తాడికల్ గ్రామానికి చెందిన మాచర్ల రాజయ్య విలేకరినంటూ నమ్మబలికి తనకు ఉన్న 7 ఎకరాల వ్యవసాయ భూమిలో 6 ఎకరాలు పట్టా కావడంతో మరో ఎకరం భూమిని పట్టా చేసేందుకు రూ.లక్ష ఇవ్వాలని సూచించడంతో ఫోన్ ఫే ద్వారా లక్ష రూపాయలు ముట్టజెప్పినట్లు బాధితుడు తెలిపారు. కాగా ఒక ఎకరం పట్టాతో పాటు ఎస్సారెస్పీ కాలువలో భూములు కోల్పోయిన రైతులకు పరిహారం ప్రభుత్వం చెల్లిస్తుందని, మరికొంత డబ్బులు ఇస్తే రూ.96 లక్షల పరిహారం ఇప్తిస్తానని మరో సారి నమ్మబలకడంతో ఆశ కలిగిందన్నారు. దీంతో విడతల వారీగా రాజయ్యకు రూ.31 లక్షలు వరకు ఫోన్ ఫ్త, గూగుల్ ఫే ద్వారా డబ్బులు అప్పజెప్పినప్పటికీ పరిహారం రాకపోవడంతో అనుమానంతో కరీంనగర్ కలెక్టరేట్‌కు వెళ్లి వివరాలు తెలుసుకుంటే ప్రభుత్వం ఎవరికీ పరిహారం ఇవ్వలేదని అధికారులు చెప్పడంతో మోసపోయామని గ్రహించినట్లు పూజారి ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో పలుమార్లు రాజయ్య ఇంటి వద్దక వెళ్లి డబ్బులు తిరిగి ఇవ్వాలని కోరడంతో అధికారికి డబ్బుల ఇచ్చానని ఏదో నెంబర్‌కు ఫోన్ చేసి బయట వ్యక్తులతో ఫోన్‌లో మాట్లాడించడంతో వేచి చూశానన్నారు. ఎకరం భూమి పట్టా చేయకుండా, పరిహారం ఇప్పించకుండా నష్టపరిహారం వచ్చినట్లు ఫేక్ సర్టిఫికెట్ అందించాడని పేర్కొన్నారు. రాజయ్యపై పోలీసు అధికారులు చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, తన వద్ద వసూలు చేసుకున్న రూ.31 లక్షలు రికవరీ చేసి ఇప్పించాలని వేడుకుని పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు బాధితుడు తెలిపారు.

# హుదా స్కూలు మూసివేతకు పలువురి కుట్ర



**ప్రజాపక్షం/కరీంనగర్:** కరీంనగర్‌లోని హుదా హైస్కూల్‌పై దౌర్జన్యానికి దిగిన ఖాజా మినాహాజోద్దీన్, ఫసియుద్దీన్ నవాబ్, అలీముల్లా ఖురేషి, రజియుల్లా ఖురేషీల తీరు సరికాదని, విద్యాసంస్థను ఇబ్బందులు పెట్టొద్దని 850 మంది విధ్యార్థుల భవిష్యత్తుకు బాసటగా నిలిచిన ఎంఐఎం పార్టీ కరీంనగర్ అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్, సున్నీ మర్కజీ మిలాద్ కమిటీ అధ్యక్షుడు హాఫీజ్ సయ్యద్ మొయిజొద్దీన్ ఖాద్రీ యూసుఫ్‌లపై కావాలనే సోషల్‌మీడియాలో విష ప్రచారం చేయడాన్ని స్కూల్ సెక్రటరీ అబ్దుల్ రబ్ ముజాహిద్ లతీఫ్ అబ్దుల్, స్కూల్ బిల్డింగ్ అసలు యజమానికి అబ్దుల్ రజాక్, అసలు వారసుడు అబ్దుల్ ముఖిత్‌లు ఖండించారు. విష ప్రచారాన్ని ప్రజలు నమ్మవద్దని కోరారు. ప్రెస్‌భవన్‌లో విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. మిన్హాజుద్దీన్, ఖురేషీల గుండాగిరికి వ్యతిరేకంగా, బాధితులకు మద్దతుగా మాత్రమే గులాం అహ్మద్ వ్యవహరించారని, ఇందులో అతడి స్వార్థమేమీ లేదన్నారు. ఖాజా మినహాజొద్దీన్ , అలీముల్లా ఖురేషీకి సంబంధించిన కుటుంబ సభ్యులు తమపై జులుం, దౌర్జన్యం చేసిన అంశంలో ఎంఐఎం పార్టీ అధినేత హైదరాబాద్ ఎంపి బారిష్టర్ అసదుద్దీన్ ఓవైసీని కలవడం జరిగిందని, డిజిపి వద్దకు తీసుకెళ్లి జరిగిన అన్యాయాన్ని వివరించారన్నారు. ఈ నేపథ్యంలో కరీంనగర్ ఎంఐఎం బాధ్యుడిగా గులాం అహ్మద్ హుస్సేన్‌ను హుదా స్కూల్‌కు సంబంధించిన అంశంలో మద్దతుగా ఉండాలని ఆదేశాలివ్వడం జరిగిందని, అందుకే తమకు సాయం చేశారని పేర్కొన్నారు. వారి సాయంతో స్కూల్ ఇబ్బందులు తొలగిపోయాయని, లేకుంటే 850 మంది విధ్యార్థుల భవిష్యత్తు రోడ్డున పడేవారన్నారు. ఇది చూసి ఓర్వలేక కుట్రతో ఆర్టిఫిషల్ ఇంటలిజెన్స్ ద్వారా గులాం అహ్మద్ హుస్సేన్‌పై అతని స్నేహితుడైన యూనఫ్‌పై అసభ్యకరమైన వీడియోలను సోషల్ మీడియాలో అసత్యాలతో పోస్టులు చేసి విష ప్రచారానికి తెరలేపడం జరిగిందనారు. హుదా స్కూల్‌ను మూసి వేయించి నవాబ్ స్కూల్ రెండవ బ్రాంచ్ తెరిచేందుకు కుట్రలు జరిగాయని, ఈ కుట్రలను తిప్పికొట్టిన గులాం అహ్మద్‌పై విష ప్రచారం చేస్తున్నారన్నారు. యావత్తు ఆస్థికి అసలు వారసులం తామేనని దివంగత అబ్దుల్ రజాఖ్ వారసుడైన అబ్దుల్ ముఖీత్ తెలిపారు. ఇస్లాంలో పెంపకం దారులకు ఎలాంటి వాటా ఉండదన్నారు. హుదా స్కూల్ ఈ బిల్డింగ్‌లో నడిస్తే తమకు అభ్యంతరం లేదని, కోర్టు ద్వారా తాము వారసులమనే తీర్పు వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. హుదా స్కూల్ అధ్యక్షుడు అహ్మద్ అబ్దుల్ అజీమ్, స్కూల్ వైస్ చైర్మన్ ఖాలీద్ లతీఫీ, అబ్దుల్ రజాఖ్ సోదరుడి కుమారులు ఎంఏ లతీఫ్, షెహబాద్ మొయిజ్, హాబీబ్ శానావాజ్‌లున్నారు.



## బిసిల పోరాటాన్ని బలోపేతం చేస్తాం

**ప్రజాపక్షం/కరీంనగర్:** బిసిల పోరాటాన్ని తెలంగాణలోని పల్లెలో విస్తృత పరుస్తామని, అందుకోసం కార్యచరణతో ముందుకు సాగుతున్నామని బిసి ఆజాది ఫెడరేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు జక్కని సంజయ్ కుమార్ అన్నారు. మంగళవారం కరీంనగర్ ప్రెస్‌భవన్‌లో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. గ్రామ గ్రామాన బిసి ఉద్యమాన్ని బలోపేతం చేస్తూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై బిసిల హక్కుల కోసం పోరాటం చేయనున్నట్లు తెలిపారు. బిసిల జాగృతి కోసం మార్చి 6 నుంచి బిసిల పల్లె బాట కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. రాష్ట ప్రభుత్వం ఏర్పాటు చేసి మలివిడత కులగణన ప్రక్రియ ఫిబ్రవరి 16 నుంచి 28 వరకు జరుగుతుందని అన్నారు. బిసి ఆజాది ఫెడరేషన్ జిల్లా కన్వీనర్‌గా చిట్కూరి శ్రీనివాస్, అసెంబ్లీ అధ్యక్షుడిగా జంగ కొమురయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శిగా సంపత్ కుమార్‌లను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. బిసి ఆజాదీ ఫెడరేషన్ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు కుడికాల భాస్కర్, జిల్లా కన్వీనర్ చిలకమర్రి శ్రీనివాస్, బిసి ఆజాదీ స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్ర కో ఆర్డినేటర్ పంజాల రేవంత్ గౌడ్, నాయకులు రాజు, గోనె రాములు, కొండవేని ప్రవీణ్ తదితరులున్నారు.

## ఆసుపత్రి భవనంపై నుండి దూకిన రోగి

**ప్రజాపక్షం/ బెల్లంపల్లి :** బెల్లంపల్లి పట్టణంలోని ప్రభుత్వ100పడకల ఆసుపత్రి భవనం1వ అంతస్తు నుండి సోము అనే రోగి సోమవారం కిందికి దూకి న విషయం మంగళవారం వెలుగులోకి వచ్చింది. కన్నెపల్లి మండలం జజ్జరవెల్లి గ్రామానికి చెందిన సోము అనే వ్యక్తి అతిగా మద్యం సేవించి భార్యతో గొడవ పడడంతో సోమవారం అతని కుటుంబ సభ్యులు బెల్లంపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించారు. కాగా అదేరోజు మధ్యాహ్నం ఆసుపత్రి భవనం మొదటి అంతస్థుకు వెళ్లి అక్కడి నుండి అతను కిందకు దూకాడు. ఈ ఘటనలో సోము నుదురుకు, ముక్కు భాగాలలో గాయాలు కావడంతో ఆసుపత్రి సిబ్బంది వెంటనే అతన్ని జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## భవిష్యత్తుపై అవగాహన



**ప్రజాపక్షం/పెంచికల్ పేట్ :** మండలంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో, విద్యార్థినీ విద్యార్థులకు వారి భవిష్యత్తు (కెరియర్, గైడెన్స్) పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని కాగజ్ నగర్ డిగ్రీ కాలేజ్ వైస్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ డాక్టర్ లక్ష్మీ నరసింహం అధ్యక్షత వహించారు. మంగళవారం జరిగిన ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ డాక్టర్ లక్ష్మీ నరసింహం విద్యార్థులకు కెరియర్ గైడెన్స్ ఇచ్చి, వారు తమ స్వంత మార్గదర్శకత్వాన్ని ఎంచుకుని భవిష్యత్తులో ముందుకు సాగాలని సూచించారు. విద్యార్థులకు సరైన కెరియర్ ఎంపిక చేసే పద్ధతులపై ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు విజయనిర్మల, ఉపాధ్యాయులు ఎస్.కె బడే సాహెబ్, గంగాభవాని, లక్ష్మీ భారతి, భాగ్యశ్రీ, ఆత్మారాం, ఆస్తాబ్ అహ్మద్, ధనరాజ్, సాదియా తదితరులు పాల్గొన్నారు.

## గొల్లపల్లి గ్రామానికి బీటి రోడ్డు



**ప్రజాపక్షం/ బెల్లంపల్లి :**నెన్నెల మండలంలోని గొల్లపల్లి గ్రామానికి బీటి రోడ్ మంజూరు చేయించినందుకు గొల్లపల్లి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తమ్మినవేని రాజేష్, గ్రామ ప్రజల తరపున బెల్లంపల్లి ఎంఎల్‌ఎ గడ్డం వినోద్‌ను శాలువాతో సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎంఎల్‌ఎ గడ్డం వినోద్ ఇచ్చిన మాట ప్రకారం సకాలంలో గ్రామానికి బీటి రోడ్డు మంజూరు చేయడం అభినందనీయం అని, తక్కువ సమయంలో గ్రామ అభివృద్ధికి కృషి చేస్తున్న ఎంఎల్‌ఎ గడ్డం వినోద్‌ను అభినందిస్తూ, ఆయనకు మంత్రి పదవి రావాలని ఆకాంక్షించారు.

## ప్రతి ఒక్కరు ఇంటి పన్ను సకాలంలో చెల్లించాలి

**ప్రజాపక్షం/తాండూర్ :** తాండూరు గ్రామపంచాయతీ పరిధిలోని ప్రతి ఒక్క ఇంటి యజమాని తమ తమ ఇంటి పన్నులను సకాలంలో గ్రామపంచాయతికి చెల్లించి గ్రామపంచాయతీ అభివృద్ధికి తోడ్పడాలని పంచాయతీ కార్యదర్శి డి .దివాకర్ రావు ప్రజలను కోరారు. ఈ సందర్భంగా తాండూర్ గ్రామపంచాయతీ పరిధిలో మంగళవారం కార్యదర్శి తమ సిబ్బందితో ఇంటి పన్నులను వసూలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది మధు, తదితరులు పాల్గొన్నారు.





## కొండగట్టు అంజన్న ఆలయంలో

# భక్తుల రద్దీ

**ప్రజాపక్షం/మల్యాల:** జగిత్యాల జిల్లా మల్యాల మండలం ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన కొండగట్టు అంజన్న ఆలయంలో మంగళవారం రోజున భక్తుల రద్దీ నెలకొంది అంజన్న ను దర్శించుకునేందుకు రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలతో పాటు ఇతర రాష్ట్రాల నుండి వచ్చిన భక్తులు తెల్లవారు జాము నుండే క్యూ లైన్‌లో బారులు తీరారు. అనంతరం బేతాలుడు, శ్రీరాముల వారిని కూడా దర్శించుకున్నారు. ఆలయంలో అభిషేకాలు నిర్వహించి భక్తులకు ఇబ్బందులు కలగకుండా ఆలయ అధికారులు పర్యవేక్షించారు. మంగళవారం 20 వేల మంది భక్తులు అంజన్న ను దర్శించుకునేటట్లు అధికారులు తెలిపారు.

# ఫ్యామిలీ రెస్టారెంట్ ప్రారంభం



**ప్రజాపక్షం/జగిత్యాల టౌన్:** జగిత్యాల పట్టణంలోని నిజమాబాద్ రోడ్ లో నూతన హ్యాంగ్ ఔట్ ఫ్యామిలీ రెస్టారెంట్ ను, మంది బిర్యానీ పాయింట్‌ను మంగళవారం పట్టభద్రుల ఎంఎల్‌సి జీవన్ రెడ్డి ప్రారంభించారు. రెస్టారెంట్ యజమాన్యానికి శుభాకాంక్షలు తెలిపారు. మాజీ కౌన్సిలర్ సరితరమేష్‌రావు, మాజీ కౌన్సిలర్ నక్క జీవన్, మాజీ కౌన్సిలర్ మున్న భాయ్, గిరిధర్, అనిల్, ఇర్పాన్ తదితర నాయకులు ఉన్నారు.

# ప్రతాప తిరుమల్‌రెడ్డి సేవలు అభినందనీయం



**ప్రజాపక్షం / హుజురాబాద్ :** హుజురాబాద్ 4వ వార్డు తాజా మాజీ కౌన్సిలర్ ప్రతాప తిరుమల్ రెడ్డి సేవలు అభినందనీయమని పలువురు మాజీ ప్రజాప్రతినిధులు కొనియాడారు. తిరుమల్ రెడ్డి వివాహ వార్షికోత్సవం సందర్భంగా అతని నివాసంలో మాజీ మున్సిపల్ చైర్మన్ గందె రాధిక శ్రీనివాస్, పలువురు మాజీ కౌన్సిలర్లు, బిఆర్‌ఎస్ నేతలు ప్రతాప తిరుమల్ రెడ్డి తార దంపతులను శాలువాతో సన్మానించి పెళ్లి రోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా పలువురు మాట్లాడుతూ కౌన్సిలర్‌గా తన వార్డులో అభివృద్ధి చేయడంతో పాటు ప్రజలకు సంక్షేమ పథకాలు అందించడంలో తన వంతు కృషి చేస్తూ ప్రజల అభిమానం పొందడం గర్వకారణమన్నారు. ప్రతాప తిరుమల్ రెడ్డి దంపతులు ఆయురారోగ్యాలతో వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు. మాజీ కౌన్సిలర్లు కేసిరెడ్డి లావణ్య, కళ్లెపల్లి రమాదేవి, అపరాజ ముత్యం రాజు, కొయ్యడ కమలాకర్ గౌడ్, యూత్ నాయకుడు విడపు అనురాగ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్‌ఎంఎంఎస్‌ఎస్ పరీక్షలో అవకతవకలు!

(1వ పేజీ తరువాయి)

నుండి 98 మంది విద్యార్థులు ఎన్‌ఎంఎంఎస్ పరీక్షకు ఎంపికయ్యారు.ఎంపికైన వారిలో ఒక్క బైంసా సెంటర్ నుండి 61 మంది విద్యార్థులు ఎంపిక కావడం ఇక్కడ గమనించాల్సిన అవసరం ఉంది.మిగతా జిల్లాలోని నాలుగు ఎంపిక కావడం పలు అనుమానాలకు తావిస్తుంది.బైంసా,ప్రభుత్వ ఉన్నత పాఠశాల నిర్మల్ పట్టణంలోని జుమ్మేరాత్పేట్,ప్రభుత్వ ఉన్నత పాఠశాల సోమవార్ పేట్,నిర్మల్,జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల,ఖానాపూర్ లలో నిర్వహించారు.బైంసా ప్రభుత్వ పాఠశాలల్లో 180 మంది,జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 190 మంది,నిర్మల్ పట్టణంలోని జుమేరాత్ పెట్ ఉన్నత పాఠశాలలో 200 మంది,ప్రభుత్వ ఉన్నత పాఠశాల సోమవార్ పేట్ నిర్మల్ నుండి 200 మంది అదేవిధంగా ఖానాపూర్ బాలికల ఉన్నత పాఠశాల నుండి 240 మంది విద్యార్థిని విద్యార్థులు మొత్తం జిల్లా వ్యాప్తంగా 1010 మంది విద్యార్థులు హాజయ్యారు అయితే బైంసాలోని రెండు సెంటర్లలో 32 ఉన్నత పాఠశాలల విద్యార్థులు పరీక్ష రాయగా,నిర్మల్లోని రెండు సెంటర్లలో 28 ఉన్నత పాఠశాలల విద్యార్థులు పరీక్షలు రాశారు.అదే విధంగా ఖానాపూర్ సెంటర్లో 13 ఉన్నత పాఠశాల విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారు.ఇదిలా ఉండగా కేవలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బైంసా సెంటర్లో వాసిన 190 మంది విద్యార్థులో 61 మంది విద్యార్థులు నాలుగు సంవత్సరాలకు గాను ప్రతి ఏటా 12 వేల స్కాలర్షిప్‌కు ఎంపికవడం జరిగింది.అదే బైంసాలోని మరొక సెంటర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల నుండి 180 మంది విద్యార్థులు పరీక్షకు హాజరుకాగా కేవలం ఏడు గురు విద్యార్థులు మాత్రమే ఎన్‌ఎంఎంఎస్ ఎస్ స్కాలర్షిప్కు ఎంపిక కావడం విశేషం,నిర్మల్ పట్టణంలోని రెండు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 400 మంది విద్యార్థులు ఈ పరీక్షకు హాజరయ్యారు. కానీ ఆ 400 మంది విద్యార్థుల కెల్లా ఏ ఒక్క విద్యార్థి కూడా ఈ పరీక్షలో ఎంపిక కాకపోవడం వల్ల పాలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.గత సంవత్సరం నవంబర్ 24న ఈ పరీక్ష జిల్లాలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల బైంసా,జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఇక ఖానాపూర్ ఉన్నత పాఠశాల నుండి ఎక్కువ మొత్తంలో 240 మంది విద్యార్థులు హాజరైనప్పటికీ కేవలం ఐదుగురుమాత్రమేఅర్హత సాధించారు. అందులోనూ మస్కాపూర్ పాఠశాల విద్యార్థులే ఎంపికయ్యారు.

**పలు అనుమానాలకు తావిస్తున్న ఫలితాలు...**

ఈ ఫలితాలు పలు అనుమానాలకు తావిస్తున్నాయి.ఒకే బైంసా సెంటర్ నుండి 61 మంది ఎంపిక కావడంలో అంతర్యమేమిటో ఎవరికి అంతు పట్టడం లేదు.గతంలో ఏనాడు కూడా ఇలాంటి ఫలితాలు రాలేదు.ఏం జరిగింది..?ఎలా జరిగింది? నిగ్గు తేలాల్సిన అవసరం ఎంతైనా ఉంది.ఏకపక్ష ఫలితాలు రావడంలో కారణాలను పట్టుకోవాల్సిన అవసరం కొట్టొచ్చినట్లు కనిపిస్తుంది.నిర్వహణ లోపమా లేక ఉద్దేశపూర్వకంగా ఇలాంటి ఫలితాలకు ప్లాన్ జరిగిందా.జిల్లాలో కష్టపడి చదివిన ఎంతో మంది విద్యార్థులు నిరాశ నిస్పృహలకు లోనవుతున్నారు.ప్రతి సంవత్సరం జిల్లాలోని మస్కాపూర్ పాఠశాల నుండి పదికి పైగా విద్యార్థులు ఎంపిక అవుతుండగా ఈ సారి కేవలం ఐదుగురు మాత్రమే అర్హత సాధించారంటే ఆ పాఠశాల విద్యార్థులు,ఉపాధ్యాయులు జీర్ణించుకోలేకపోతున్నారు.గతంలో రెండుసార్లు రాష్ట్రస్థాయిలో మూడు సార్లు జిల్లా స్థాయిలో ప్రథమ స్థానాన్ని చేజిక్కించుకున్న ఈ పాఠశాల ఈ సారి కేవలం ఐదుగురు విద్యార్థులు మాత్రమే ఎంపిక కావడం పట్ల విస్మయం చెందుతున్నారు. ఇలాంటి ఫలితాలు రావడానికి కారణాలను వెలికితీయడానికి కేంద్ర,రాష్ట్ర సంబంధిత అధికారులతో పాటు జిల్లా కలెక్టర్,జిల్లా విద్యాశాఖ అధికారి సమగ్ర విచారణ జరిపించి నిజా నిజాలను బయటకు తీయాల్సిన అవసరం ఉంది. మాస్ కాపీయింగ్ జరిగినట్లు కలెక్టర్కు గ్రామస్తుల ఫిర్యాదు ఇటీవల బైంసాలో నిర్వహించిన ఎన్‌ఎంఎంఎస్ పరీక్షల్లో మాస్ కాపీయింగ్ జరిగినట్లు మస్కాపూర్ గ్రామస్తులు,విద్యార్థులు సోమవారం కలెక్టర్ అభిలాష అభినవ్‌కు కలెక్టరేట్ ఫిర్యాదు చేశారు. అవుకతవకలు జరిగినట్లయితే దోషులను కఠినంగా శిక్షించాలని జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు షబ్బీర్ అలీ,డాక్టర్ సాజిద్ మేరాజ్ లు డిమాండ్ చేశారు.

# కబ్జా కోరల్లో ప్రభుత్వ స్థలం!

(1వ పేజీ తరువాయి)

ప్రకారం, ప్రభుత్వం ప్రతిపాదించిన భూమిపై పలువురు అధికారపార్టీ నేతలు, బీఆర్ఎస్ పార్టీ నేతలతో పాటు ఆస్నాద్ గ్రామంలో విధులు నిర్వహిస్తున్న ఓ ప్రభుత్వ ఉపాధ్యాయుడు కూడా ఆక్రమించేందుకు ప్రయత్నం చేస్తున్నారని చెబుతున్నారు. ఆక్రమణ గురించి స్థానిక ఎంఎల్‌ఎకు, జిల్లా కలెక్టర్ కు పిర్యాదు చేసినప్పటికీ, అక్రమార్కుల ఆగడాలు ఆగడం లేదు.

**అధికారుల తీరుపై అనుమానాలు..**

ప్రభుత్వ స్థలం అక్రమంగా ఆక్రమించే ప్రయత్నం జరుగుతున్నా, పలుమార్లు స్థానిక విలేకరులు అధికారులకు వ్రాతపూర్వకంగా పిర్యాదులు చేసినప్పటికీ, అధికారులు వ్యవహరించిన తీరు అనుమానాలకు తావిస్తున్నట్లు స్థానికులు పేర్కొంటున్నారు. మామూలుగా, అక్రమార్కులకు అనుకూలంగా రికార్డులను మార్చేందుకు కొందరు అధికారులు ప్రయత్నిస్తున్నట్లు తహసీల్దార్ కార్యాలయంలో చర్చలు జరుగుతున్నాయి. కొన్ని రోజుల క్రితమే రికార్డు రూములో విధులు నిర్వహిస్తున్న చెన్నూరు పట్టణానికి చెందిన ప్రైవేట్ వ్యక్తి ద్వారా పాత రికార్డు పుస్తకంలో ఖాళీ స్థలాన్ని గుర్తించి, సర్వే నెం. 863లో అక్రమార్కుల పేరున అసైన్మెంట్ చేర్చే ప్రయత్నం చేశారని ఆరోపణలు ఉన్నాయి. ప్రభుత్వ రికార్డులు పారదర్శకంగా నిర్వహించకపోవడం, కొందరు అధికారుల నిర్లక్ష్యం, ప్రైవేట్ వ్యక్తులకు కీలకమైన రికార్డులు అప్పగించడం పై అనేక ప్రశ్నలు లేవనెత్తాయి. గతంలోనూ, సర్వే నెం. 840, 869లో పలు ప్రభుత్వ స్థలాల రికార్డులు మాయం కావడం, అక్రమార్కులు ఆ భూములను ఆక్రమించి అమాయకులకు అమ్మడం వంటి ఘటనలు చోటుచేసుకున్నాయి.

## నిర్లక్ష్యం, పారదర్శకత లేకపోవడం

భూసంబంధిత రికార్డుల్లో పారదర్శకత లేకుండా అక్రమార్కుల ప్రయోజనాలకు మద్దతుగా చర్యలు తీసుకుంటున్నారని స్థానికులు విమర్శిస్తున్నారు. అధికారుల నిర్లక్ష్యాన్ని చూసి ఉన్నతాధికారులు స్పందించి విలేకరుల ఇళ్ల స్థలాల కోసం ప్రతిపాదించిన భూమి పై అక్రమాలు జరగకుండా చూడాలని, ప్రభుత్వ స్థలం ఆక్రమించేందుకు ప్రయత్నిస్తున్న అక్రమార్కులపై చర్యలు తీసుకోవాలని, అలాగే ఆ స్థలంలో హెచ్చరికా బోర్డు ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

# ముఖ్యమంత్రి రేవంత్‌కు మహాశివరాత్రి ఆహ్వానం

**ప్రజాపక్షం / రాజన్న సిరిసిల్ల ప్రతినిధి :** తెలంగాణ రాష్ట్రంలోనే అతిపెద్ద పుణ్యక్షేత్రం అయిన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి దేవస్థానంలో ఈ నెల 25 నుంచి 27 వరకు ఎంతో వైభవోపేతంగా నిర్వహించే మహా శివరాత్రి జాతర వేడుకలకు రావాల్సిందిగా కోరుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ముఖ్యమంత్రి సలహదారు వేం నరేందర్ రెడ్డి, ఎమ్మెల్సీ, పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, ఎంపీ, ఎమ్మెల్యే లకు రాష్ట్ర ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్, ఆలయ అర్చకులు, అధికారులు మహాశివరాత్రి ఆహ్వాన పత్రికను మంగళవారం అందజేశారు.

## ఆలయ విస్తరణ పనులపై సీఎం ఆరా

రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో చేపడుతున్న రాజన్న ఆలయ విస్తరణ అభివృద్ధి పనులపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆరా తీయగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పనులు టెండర్ దశలో ఉన్నాయని వివరించారు. ఈ సందర్భంగా గత ప్రభుత్వంలో లాగా పనుల్లో జాప్యం చేయకుండా ఆలయం విస్తరణ పనులను వేగవంతం చేయాలని, రాజన్న దర్శనానికి వచ్చే భక్తులకు మెరుగైన దర్శనం కల్పించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. వేములవాడ ప్రజలు రాజన్న భక్తులు ఎంత కాలం నుంచి ఎదురు చూస్తున్నా రోడ్డు వెడల్పుకు సంబంధించి భూ సేకరణ కోసం నిధులు విడుదల చేయాలని సంబంధిత అధికారులకు ముఖ్యమంత్రి ఆదేశాలు జారీ చేశారు.

## మహాశివరాత్రికి ఘనంగా ఏర్పాట్లు చేయాలి

మహాశివరాత్రి జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లను త్వరగా పూర్తి చేయాలని అధికారులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. భక్తులకు శీఘ్ర దర్శనం, క్యూలైన్లలో ఎలాంటి ఇబ్బంది తలెత్తకుండా తాగునీటి వసతి, చలువ పందిళ్ళు తదితర ఏర్పాట్లు ముమ్మరం చేసి రాజన్న భక్తులకు మెరుగైన వసతులు కల్పించి మహాశివరాత్రి జాతర ఘనంగా నిర్వహించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఈవో కే వినోద్ రెడ్డి, ఏ ఈ ఓ బ్రహ్మన్న గారి శ్రీనివాస్, అర్చకులు చంద్రగిరి శరత్, గోపన్న గారి చందు, మామిడిపల్లి శరత్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# అంతిమ యాత్రలో ఎంఎల్ఎ

**ప్రజాపక్షం/మల్యాల:** జగిత్యాల జిల్లా మల్యాల మండలం నూకపెల్లి గ్రామానికి చెందిన చెవులమద్ది స్రవంతి 8 నెలల గర్భవతి కడుపులో బిడ్డతో సహా సోమవారం మృతి చెందిన విషయం తెలుసుకున్న చొప్పదండి శాసనసభులు మేడిపల్లి సత్యం మంగళవారం ఆమె పార్థివ దేహానికి నివాళులు అర్పించి, అంతియా యాత్రలో పాల్గొని ప్రగాఢ సుభూతి తెలిపారు. దహన సంస్కారాల ఖర్చుల నిమిత్తం నగదు 10 వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు దొంగనాథరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ బత్తిని శ్రీనివాస్‌గౌడ్, దార ఆదిరెడ్డి, వెలమ లక్ష్మారెడి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు శనిగారపు తిరుపతి, మేక లక్ష్మ న్, మిస్త్రీ సీను, కనుకుట్ల జలంధర్, మర్రి లక్ష్మ ణ్, తుంగపల్లి మోహన్, నక్క అనిల్, సతీష్‌రెడ్డి, మల్లేశం, బిఎస్ రమణ, బండి రవి, శ్రీనివాస్ అంజయ్య, కంచర్ల లక్ష్మ ణచారి, సంజీవ్, తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు

# పవర్ శిక్షణ తరగతులు

**ప్రజాపక్షం/కోరుట్ల:** జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణంలో టిజిఎస్ ఆర్టీసి ఎండి సజ్జనార్ ఆదేశాల మేరకు పవర్ శిక్షణ కార్యక్రమంను మంగళవారం నిర్వహించడం జరిగింది. డిపో గ్యారెజీలో డిపో మేనేజర్ అన్ని రకాల అంశాలపైన ఉద్యోగులకు శిక్షణ ఇవ్వడం జరిగింది. డిపో మేనేజర్, కండక్టర్లు, డ్రైవర్లు, హైర్ బస్ డ్రైవర్‌లు, సూపర్‌వైజర్‌లు ఈ శిక్షణ కార్యక్రమానికి హాజరయ్యారు.

# ఎంఎల్‌సి అభ్యర్థులకు మద్దతు

**ప్రజాపక్షం/మల్యాల:** జగిత్యాల జిల్లా మల్యాల మండల కేంద్రం అంగడిబజార్‌లో బిజెపి మల్యాల మండలాధ్యక్షులు గాజుల మల్లేశం ఆధ్వర్యంలో మంగళవారం బిజెపి పట్టభద్రుల , టీచర్ ఎంఎల్‌సి మేనిఫేస్టో పోస్టర్ విడుదల చేసి ప్రచార కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఇంటింటికి తిరుగుతూ బిజెపి అభ్యర్థికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను కోరారు. పెద్దల సభలో ప్రశ్నించే గొంతు ఉండాలంటే బిజెపి అభ్యర్థులకు ఓటు వేయాలని, నిరుద్యోగ సమస్యల మీద కొట్లాడి బీజెపి గెలిపించుకుందామన్నారు.బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు బింగి వేణు, బొబ్బిలి వెంకటస్వామియాదవ్, బొట్ల ప్రసాద్, సంఘని రవి, గౌతం, సంతోష్, మహేష్, రవి, రాములు, శ్రీకాంత్‌రెడ్డి, శ్రీధర్ గౌడ్, వినోద్, అనిల్, గంగాధర్, హరీష్ పాల్గొన్నారు.



## ఆర్మూర్ మోడల్ స్కూల్లో ఫేర్వేల్ పార్టీ




**ప్రజాపక్షం / ఆర్మూర్ :**మునిసిపల్ కేంద్రం లోని మాడల్ స్కూల్లో మంగళవారం 202425 విద్యాసంవత్సరానికి సంబంధించిన విద్యార్థులు ఫేర్వేల్ పార్టీ నిర్వహించారు. విద్యార్తినిలు నృత్యాలు చేస్తు అందరిని ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా మాడల్ స్కూల్ ప్రిన్సిపాల్ ఏవిఆర్ శ్యాం మాట్లాడుతూ విద్యార్థులు జీవితంలో తమ లక్ష్యాలను గుర్తుంచుకోవాలని, లోపాలకు ఎటువంటి సాకులు చెప్పకుండా ఇష్టపడి చదవాలని, మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించాలని ప్రోత్సహించారు. లక్ష్యాలు చేరుకోవడానికి మంచి అలవాట్లు, ఆరోగ్యకరమైన మనస్తత్వం, దేవునికి భయపడడం ప్రాముఖ్యతను వివరించారు. కార్యక్రమంలో అధ్యాపకులు కరణ్, సంధ్యారాణి, లక్ష్మి కాంత్, విద్యార్థులు పాల్గొన్నారు.

## కొత్త విద్యుత్‌స్తంభాల ఏర్పాటు



**ప్రజాపక్షం/మోర్తాడ్:**విద్యుత్‌లో అంతరాయం కలుగకుండా ఉండేందుకు గాను స్తంభాలకు మరమ్మతులు చేపట్టామని విద్యుత్ ఎఇరమేష్ అన్నారు. గత వారం రోజుల నుంచి బాల్కొండ నియోజకవర్గం మోర్తాడ్ మండల కేంద్రంలో విద్యుత్ శాఖ సిబ్బంది తుప్పు పట్టిన, చెడిపోయిన స్తంభాల స్థానంలో కొత్త విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేస్తున్నారు. ఈ సందర్భంగా ఎఈ రమేష్ మాట్లాడుతూ... గత కొన్నేళ్లుగా చెడిపోయి ఉన్న ఐరన్ విద్యుత్ స్తంభాల స్థానంలో కొట్ట వాటిని ఏర్పాటు చేస్తున్నామన్నారు. తుప్పు పట్టిన, వంగిపోయిన స్తంబాలను తొలగించి, కొత్త వాటిని ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఆయా వీధుల లోని విద్యుత్ వినియోగదారులు విద్యుత్ శాఖ సిబ్బందికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మోర్తాడ్ లైన్స్ ఇన్స్పెక్టర్ గంగారాం, లైన్‌మెన్ రామస్వామి, సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా పాఠశాల వార్షికోత్సవ వేడుకలు

**ప్రజాపక్షం/ఎడపల్లి:**నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండలంలోని జాన్కంపేట్ గ్రామ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మంగళవారం పాఠశాల వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. వార్షికోత్సవంలో భాగంగా విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు, నృత్య ప్రదర్శనలు, నాటికలు ఆకట్టుకున్నాయి. సమాజానికి సందేశం ఇచ్చే అంశాలను, చదువు విలువను చెప్పే వివిధ అంశాలను పిల్లలకు ఉపాధ్యాయులు వివరించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ.. విద్యార్థులు చదువుతోనే ఉన్నత శిఖరాలను చేరుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పిఎం శ్రీ ద్వారా విద్యాసంస్థలలో మౌలిక వసతులు

### కలెక్టర్ అభిలాష అభినవ్



**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్:**పిఎం శ్రీ ద్వారా కేటాయించిన నిధులను విద్యాసంస్థలలో మౌలిక వసతులను సమకూర్చుకోవాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు.సోమవారం రాత్రి కలెక్టరేట్ సమావేశ మందిరంలో విద్యాశాఖ అధికారులతో పీఎం శ్రీ నిధుల వినియోగంపై ఆమె సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,జిల్లాలోని పాఠశాలలకు కేటాయించిన పిఎంశ్రీ నిధులు,ఇప్పటివరకు ఖర్చు చేసిన నిధులకు సంబంధించిన వివరాలను అయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులను అడిఇ తెలుసుకున్నారు.పాఠశాలల్లో పలు ప్రత్యేక దినోత్సవాలు నిర్వహణకు ఈ నిధులను వినియోగించుకోవచ్చునని తెలిపారు.విద్యార్థుల్లో నైపుణ్యాలను పెంచుటకు ఉపయోగపడు ప్రత్యేక పరికరాలు,ఉపకరణాలు,క్రీడా వస్తువులను కొనుగోలు చేయాలన్నారు.ప్రత్యేక నిధులను పాఠశాలల్లో వసతుల నిర్వహణ,పచ్చదనం పెంపొందించుటకు ఖర్చు చేయాలన్నారు.అవసరమైన చోట సీసీ కెమెరాలు ఏర్పరుచుకోవాలి అన్నారు.నిధులను సక్రమంగా వినియోగించుకుంటూ పాఠశాలల అభివృద్ధికి చర్యలు చేపట్టాలని ఆదేశించారు.ఈ సమావేశంలో డిఈఓ పి.రామారావు,విద్యాశాఖ అధికారులు,ప్రధానోపాధ్యాయులు,అధికారులు,సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

## బడుగుల బాంధవుడు భాగరెడ్డి వర్మ 86వ వర్ధంతి వేడుక




**ప్రజాపక్షం/మంచిర్యాల టౌన్ :** హైదరాబాద్ కేంద్రంగా దళిత ఉద్యమానికి దారి చూపి దేశవ్యాపితంగా దళితహక్కుల కోసం దళితుల అభివృద్ధి కోసం ఎనలేని సేవలు చేసి పోరాటాలను చేసిన వ్యక్తి భాగ్యరెడ్డి వర్మ 86వ వర్ధంతి వేడుకలను మంచిర్యాలలో మంగళవారం డిహెచ్‌పిఎస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డిహెచ్‌పిఎస్ జిల్లా కార్యదర్శి దేవి పోచన్న మాట్లాడుతూ, హైదరాబాద్ కేంద్రంగా బౌద్ధాన్ని ప్రచారం చేసిన వ్యక్తి భాగ్యరెడ్డి వర్మ అని మేము పంచములము కాదు దేశం మూలవాసులమని ఎలుగెత్తి చాటిన దక్కన్ పూలే భాగ్యరెడ్డి వర్మ అని కొనియాడారు. ఉద్యమకారుడిగా హక్కుల కార్యకర్తగా రచయితగా పాత్రికేయుడిగా సంఘ సంస్కర్తగా బహుముఖ ప్రజ్ఞాశాలి అయిన భాగ్యరెడ్డి వర్మ హైదరాబాద్ సంస్థానంలో 26 దళిత బాలికల పాఠశాలను స్థాపించి విద్య ద్వారానే దళితులు సమాజంలో గౌరవ మర్యాదలు పొందుతారని నమ్మిన వ్యక్తి అన్నారు. నిజాం ప్రభుత్వకాలంలో ఉర్దూ రాజభాషగా ఉన్న రోజుల్లో తెలుగు భాష అభివృద్ధికి కృషి చేస్తు హైదరాబాద్ నగరంలో తెలుగులో విద్యాబోధన చేయించి దళితుల విద్యాభివృద్ధికి కృషి చేసిన వ్యక్తి అని కొనియాడారు. బాల్యవివాహాలు, అంటరానితనం లాంటి దురాచారాలపై ఉద్యమించి అహింస సమాజాన్ని స్థాపించి సంఘ సంస్కరణ కృషి చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో డిహెచ్‌పిఎస్ నాయకులు మొగిలి లక్ష్మణ్, మాడిశెట్టి సత్యనారాయణ, కీర్తి రాజు, వెన్నమండి, మాడిశెట్టి లక్ష్మణ్, మాడిశెట్టి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## నేర నియంత్రణకు కమ్యూనిటీ కాంటాక్ట్



**ప్రజాపక్షం/తాండూర్ :**తాండూర్ సర్కిల్ పరిధిలో నేర నియంత్రణ, ప్రజలకు భద్రతా భావం కల్పించేందుకు కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రామ్ ప్రారంభించినట్లు తాండూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కుమారస్వామి తెలిపారు. రామగుండం పోలీస్ కమిషనర్ వి. శ్రీనివాసరావు, మంచిర్యాల డిసిపి భాస్కర్, బెల్లంపల్లి ఎసిపి రవికుమార్ ఆదేశాల మేరకు మంగళవారం తెల్లవారుజామున మాదారం టౌన్షిప్ లో పోలీసులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. తనిఖీల్లో ధృవపత్రాలు లేని 50 ద్విచక్ర వాహనాలు, 10 ఆటోలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. తనిఖీల అనంతరం సర్కిల్ ఇన్స్పెక్టర్ కుమారస్వామి మాట్లాడుతూ, నేరాల నియంత్రణకు ప్రజల సహకారం ఎంతో అవసరమని, సమాజంలో అనుమానాస్పద వ్యక్తుల కదలికలను గమనించడం , చట్టవ్యతిరేక కార్యకలాపాలను అరికట్టడం ఈ ప్రోగ్రామ్ లక్ష్యమని చెప్పారు. కాలనీలు, అపార్ట్‌మెంట్లలో కొత్తగా ఎవరు వచ్చి నివాసం ఏర్పరచుకుంటున్నారో సమాచారం పోలీసులకు తెలియజేయాలని సూచించారు. ట్రాఫిక్ ఉల్లంఘనలపై పోలీసులు కఠినంగా వ్యవహరించనున్నారు. వాహనదారులు డ్రైవింగ్ లైసెన్స్, రిజిస్ట్రేషన్, పొల్యూషన్, ఇన్సూరెన్స్ వంటి పత్రాలను తప్పనిసరిగా వెంట పెట్టుకోవాలని హెచ్చరించారు. ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన వారికి కొత్త చట్టాల ప్రకారం గరిష్ట జరిమానాలు, శిక్షలు అమలు చేయనున్నట్లు వెల్లడించారు. మహిళల భద్రతపై పోలీసులు శక్తివంతమైన చర్యలు తీసుకుంటారని, అసభ్య ప్రవర్తన, వేధింపులు, మానసిక, శారీరక హింసకు పాల్పడిన వారిపై కఠిన చట్టపరమైన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. షీ టీమ్స్ నిరంతరం పని చేస్తున్నాయని, అత్యవసర పరిస్థితుల్లో డయల్ 100 లేదా పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. సమాజ భద్రతలో సిసి కెమెరాలు కీలక భూమిక పోషిస్తున్నాయని, వ్యాపార సముదాయాలు, కాలనీల్లో స్వచ్ఛందంగా సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని పోలీసులు సూచించారు. నేరాలను అరికట్టడంలో అవి కీలక ఆధారాలుగా ఉపయోగపడతాయని తెలిపారు. సైబర్ నేరాల విస్తృతి పెరుగుతుండటంతో ప్రజలు మరింత అప్రమత్తంగా ఉండాలని, మోసపూరిత లింకులు, సందేహాస్పద ఫోన్ కాల్స్, బ్యాంకింగ్ ఫ్రాడ్‌ల విషయంలో జాగ్రత్తగా వ్యవహరించాలని, ఏమైనా అనుమానాస్పద కార్యకలాపాలు గమనించిన వెంటనే 1930 లేదా స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. ప్రజల భద్రతే తమ ప్రథమ బాధ్యత అని పేర్కొన్న పోలీసులు, నేరాలు, చట్టవ్యతిరేక కార్యకలాపాలు గమనించిన వెంటనే డయల్ 100 కు ఫోన్ చేసి తెలియజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తాండూర్ ఎస్ఐ కిరణ్ కుమార్, మాదారం ఎస్ఐ,పోలీస్ సిబ్బంది, కాలనీ ప్రజలు పాల్గొన్నారు.

## సమగ్ర దర్యాప్తు చేసి నిజానిజాలను వెలికి తీయాలి..

### టిఎస్‌పిటిఎ డిమాండ్



**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్:**కేవలం బైంసాలోని ఒకే సెంటర్ నుండి 61 మంది విద్యార్థులు ఎంపిక కావడం పట్ల సర్వత్రా అనుమానాలు ఉన్నాయి.తక్షణ సంబంధిత అధికారులు స్పందించి జరిగిన అవకతవకలపై చర్యలు తీసుకోవాలని టి.ఎస్.పి.టిఏ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు షేక్ షబ్బీర్ అలీ,డాక్టర్ సాజిద్ మేరాజ్ లు డిమాండ్ చేశారు.ఈ మేరకు జిల్లా కలెక్టర్ తో పాటు రాష్ట్ర విద్యాశాఖ ఉన్నతాధికారులకు,కేంద్ర సంబంధిత మంత్రికి విజ్ఞాపన పత్రాలు పంపడం జరిగింది.వెంటనే నిర్మల్ జిల్లా కేంద్రంలో ఈ పరీక్షను పునర్ నిర్వహణ చేసి నిజమైన అర్హులైన విద్యార్థులను ఎంపిక చేయాల్సిన అవసం ఎంతైనా ఉందని వారు అభిప్రాయపడ్డారు.రాత్రింబవళ్లు కష్టపడి పరీక్ష రాసిన విద్యార్థులకు న్యాయం జరగాల్సిందే.

## పట్టభద్రుల ఎమ్మెల్సీగా బిజెపి అభ్యర్థి



**ప్రజాపక్షం/మంచిర్యాల :** పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థి అంజిరెడ్డిని మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని బిజెపి జిల్లా అధ్యక్షుడు నగునూరి వెంకటేశ్వర్‌గౌడ్, రఘునాథ్ వెరబెల్లి కోరారు. మంగళవారం వారు మంచిర్యాల జిల్లా కోర్టులో భార్ అసోసియేషన్ సభ్యులను కలిసి బిజెపి అభ్యర్థిని గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా న్యాయవాదులతో కలిసి భోజనం చేసి పట్టభద్రుల ఎమ్మెల్సీగా బిజెపి అభ్యర్థి అంజిరెడ్డిని గెలిపించుకుంటే ప్రశ్నించి పోరాడే గొంతకను శాసనమండలిలో వినిపించుకోవచ్చని తెలిపారు. బిజెపి అభ్యర్థి గెలించాలని ఇందుకు మొదటి ప్రాధాన్యత ఓటును బిజెపికి వేయాలని న్యాయవాదులను కోరారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు చల్లా నారాయణ రెడ్డి, తుల అంజనేయులు, కర్రె లచ్చన్న, పూదరి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఫైలేరియా నిర్ధారణ పరీక్షలు

### 300 మందికి రక్త నమూనాలు సేకరణ



**ప్రజాపక్షం / జన్నారం:**ఫైలేరియా (బోదకాలు) వ్యాధి నిర్ధారణ, నివారణ కోసం జన్నారం మండలంలోని తపాలాపూర్ గ్రామంలో ప్రత్యేక కార్యాచరణను చేపట్టారు. జిల్లా ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య సిబ్బంది గ్రామ ప్రజలకు ఫైలేరియా వ్యాధి గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామంలో 300 మందికి రక్త నమూనాలు సేకరించడం జరిగింది. వైద్య సిబ్బంది ఫైలేరియా వ్యాధి లక్షణాలను, దీనిని నివారించేందుకు తీసుకోవలసిన జాగ్రత్తలను వివరించారు. రక్త నమూనాల సేకరణతో గ్రామంలో ఫైలేరియా వ్యాధి నిర్ధారణ పూర్తి స్థాయిలో జరగనుందని దీంతో ప్రజల ఆరోగ్యాన్ని కాపాడుకునే అవకాశాలు పెరుగుతాయని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సబ్ యూనిట్ ఆఫీసర్ గుండేటి నాందేవ్, ఎంఎల్‌టిఎస్ సంతోష్, సూపర్వైజర్లు జంగమ్మ, రాంబాబు, హెల్త్ అసిస్టెంట్లు కొల్లూరి కమలాకర్, పోచయ్య, రషీద్ ఖాన్, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బోన్ క్యాన్సర్‌తో బాధపడుతున్న వాడీ గ్రామ యువకుడు

* యువతరం యూత్ ఆధ్వర్యంలో 30వేలు అందజేత
* వైద్యం కోసం 90 లక్షల ఖర్చు మరో 50 లక్షలు కావలన్న వైద్యులు



**ప్రజాపక్షం/నిజామాబాద్ ప్రతినిధి:**బోన్ క్యాన్సర్‌తో బాధపడుతున్న వాడీ గ్రామ యువకుడు అపన్నహస్తం కోసం ఎదురుచూస్తున్నారు. నిజామాబాద్ జిల్లా ధర్పల్లి మండలం వాడీ గ్రామానికి చెందిన సుంకరి నర్సయ్య, లక్ష్మీ ల రెండవ కుమారుడు సుంకరి హరీష్ గత ఐదారు ఏళ్ల క్రితం బతుకుదెరువు కోసం గల్ఫ్ దేశం వెళ్లారు. ఆరోగ్యం బాగాలేక సెలవుపై స్వదేశానికి వచ్చాడు. నిజామాబాద్‌లో వైద్యం కోసం సంప్రదించగా మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ వెళ్లాలని సూచించటంతో హైదరాబాద్‌లోని యశోధ హాస్పిటల్‌లో లబోదిబోమన్న తల్లిదండ్రులు అన్నయ్య తెలిసిన వారి దగ్గర అప్పులు చేసి వైద్యం చేయించారు. బోన్ క్యాన్సర్ వ్యాధి బారిన పడి తీవ్ర అనారోగ్యంతో చావు బతుకుల మధ్య పోరాడుతున్న హరీష్‌కు గత యేడాది నుంచి ఉన్న కాస్త పొలం ఆస్తులు అమ్ముకుని చికిత్స చేయిస్తున్న రోగం నయం కాకపోవడం, తదుపరి వైద్య ఖర్చుల నిమిత్తం అధిక మొత్తంలో ఖర్చవుతుండటంతో జీవితంపై ఆశలు వదులుకున్న పరిస్థితి ఏర్పడ్డది. బంధువులు స్నేహితులు కొంతమంది చేయూతనందించినప్పటికీ వైద్యానికి పెద్దమొత్తంలో డబ్బులు అవసరం పడుతుండటంతో దాతలు సహకరించి తనను బతికించాలని వేడుకుంటున్నాడు. హరీష్ తండ్రి సుంకరి నర్సయ్యను ప్రజాపక్షంతో తన మాట్లాడుతూ తన కుమారుడు హాస్పిటల్ వైద్య ఖర్చులకున్న ఆస్తులు అమ్మి, తెలిసిన వారి దగ్గర అప్పులు చేసి ఇప్పటికే దాదాపు ౯౦ లక్షలు ఖర్చు చేశామని ఇకపై వైద్యానికి భరించే స్థోమత తమకు లేదని ప్రభుత్వం తమ కుమారున్ని ఆదుకోవాలని వేడుకుంటున్నాడు. స్వచ్ఛంద సేవ సంస్థలు ముందుకొచ్చి నా కొడుకు ప్రాణాన్ని కాపాడాలని కోరారు. అనారోగ్యంతో బాధపడుతున్న తమ గ్రామ యువకుడికి యువతరం యూత్ తరపున రూ.30,000 లు యువతరం యూత్ ఆధ్వర్యంలో చేయూత అందించారు. ఈ సందర్భంగా యూత్ అధ్యక్షులు మహేందర్ మాట్లాడుతూ లక్షలాది రూపాయలు ఖర్చు చేసిన ఆరోగ్యం కుదుటపడకపోవటంతో చికిత్స పూర్తి కావటం కోసం లక్షలాది మొత్తంలో ఖర్చవుతుందని తల్లిదండ్రులు దాతల వైపు ఎదురుచూస్తున్న విషయాన్ని తెలుసుకుని మా యూత్ ఆధ్వర్యంలో తలా కొంత పోగు చేసి ఉడత భక్తిగా అందించామన్నారు. ప్రజాప్రతినిధులు, ప్రభుత్వం తమ గ్రామ యువకున్ని ఆదుకుని వైద్యానికి సహకరించాలని మనవి చేశారు. సహాయం చేయాలనుకునే దాతలు హరీష్ 9381384011 కు సంప్రదించాలని కోరారు.

# ఎమ్మెల్సీ అభ్యర్థులకు మద్దతుగా బిజెపి నాయకులు



**ప్రజాపక్షం/బాన్సువాడ :**నసురుల్లాబాద్ మండల కేంద్రంలో బిజెపి మండల అధ్యక్షుడు సున్నం సాయిలు ఆద్వర్యంలో ఎమ్మెల్సీ అభ్యర్థులు మల్కా కొమరయ్య, అంజిరెడ్డిలకు మద్దతుగా పట్టభద్రులను కలిసి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు సున్నం సాయిలు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగుల సమస్యలను పట్టించుకోలేదని, బిజెపికి ఓటు వేసి నిరుద్యోగులకు ఇచ్చిన హామీని విస్మరించిన కాంగ్రెస్ పార్టీకి తగిన బుద్ధి చెప్పాలన్నారు. కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి హన్మాండ్లు యాదవ్, రామన్న యాదవ్, నారాయణ, కంది మల్లేశ్ తదితరులు పాల్గొన్నారు.

# గిరిజనులకు ఆర్ఓఎఫ్ఆర్ పట్టాలు



**ప్రజాపక్షం/నిజామాబాద్ ప్రతినిధి :** అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు పోడు భూములు సాగు చేసుకుంటున్న గిరిజనులకు ఆర్ఓఎఫ్ఆర్ పట్టాలు అందజేస్తామని, భూభారతి గెజిట్ నోటిఫికేషన్ రాగానే ఈ ప్రక్రియ చేపడుతామని ఎమ్మెల్యే భూపతిరెడ్డి అన్నారు. సంత్ సేవలాల్ మహారాజ్ 286వ జయంతి ఉత్సవాల సందర్భంగా భోగ్‌భండార్ కార్యక్రమం కాంగ్రెస్ ఆదివాసం గిరిజన జిల్లా చైర్మన్ కేతావత్ యాదగిరి అధ్యక్షతన మంగళవారం మోపాల్ మండలంలోని నర్సింగ్‌పల్లిలోని ఎస్ఆర్ఎస్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా భూపతిరెడ్డి సేవలాల్ మహారాజ్ చిత్రపటానికి వేసి నివాళులర్పించి మాట్లాడారు. కార్యక్రమంలో నగేష్ రెడ్డి, గంగారెడ్డి, శేఖర్‌గౌడ్, భాస్కర్‌రెడ్డి, బాగారెడ్డి, భోజన్న, లింగన్న, మోహన్‌నాయక్, ప్రతాప్‌సింగ్, ఈశ్వర్‌నాయక్, శంకర్‌నాయక్, రవినాయక్, వెంకట్రామ్, రాజు నాయక్ పాల్గొన్నారు.

# మార్కెట్ యార్డు ఎదుట పసుపురైతుల ఆందోళన

* పసుపుకు కనీస మద్దతు ధర చెల్లించాలని డిమాండ్
* దళారులు, వ్యాపారులు కుమ్మక్కై రైతులను మోసం చేస్తున్నారని ఆవేదన

**ప్రజాపక్షం/నిజామాబాద్ ప్రతినిధి:**జిల్లా కేంద్రంలోని మార్కెట్ యార్డు కార్యాలయం ఎదుట మంగళవారం పసుపు రైతులు ఆందోళన చేపట్టారు. పసుపుకు కనీస మద్దతు ధర చెల్లించాలని దళారులు రైతులు కుమ్మకై రైతులను మోసం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ మార్కెట్ యార్డు సిబ్బంది వ్యాపారులకు తొత్తుగా మారి పని చేస్తున్నారని ఆరోపించారు. మార్కెట్ యార్డులో మార్కెటింగ్ డైరెక్ట్ పర్చేసింగ్ సెంటర్ ఏర్పాటు చేయకపోవడమే రైతులను మోసం చేయడానికి నిదర్శనమన్నారు. పసుపు సీజన్ ప్రారంభమై దాదాపు రెండు నెలలు కావస్తున్నా కూడా సెంటర్ ఎందుకు ప్రారంభించలేదని ప్రశ్నించారు. రైతులకు మద్దతు ధర వ్యాపారులు సిండికేట్‌గా ఏర్పడి ధరలు నిర్ణయిస్తున్నారని, మార్కెట్‌లో వచ్చిన పసుపు నాణ్యత లేదని వంక చూపుతూ రైతు నిండా ముంచుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కనీసం రూ.15 వేలు వస్తేనే రైతులు బాగు పడుతారని మద్దతు ధర వచ్చేలా పోరాడుతామని హెచ్చరించారు. ఆందోళన కార్యక్రమంలో రైతు కూలీ సంఘం రాష్ట్ర నాయకులు ప్రభాకర్ పాల్గొన్నారు.

# రైతుల భూముల పరిరక్షణకు చర్యలు..

ఎంఎల్ సి దండే విఠల్



**ప్రజాపక్షం/పెంచికల్ పేట్ :**జిల్లాలో రైతుల సమస్యలు, ఎన్నికల ప్రచారం ఎజెండగా మండలంలోని చేడ్వాయి, కొండేపల్లి గ్రామాల్లో ఎంఎల్‌సి దండే విఠల్ మంగళవారం సుడిగాలి పర్యటన చేపట్టారు. ఈ సందర్భంగా 27వ తేదీన పట్టభద్రుల కాంగ్రెస్ ఎంఎల్‌సి అభ్యర్థి నరేందర్ రెడ్డి గెలుపు కోసం కార్యకర్తలు కష్టపడి ప్రచారం నిర్వహించాలని ఆయన హితవు పలికారు. కొండేపల్లి గ్రామంలో కొంతమంది రైతులు అటవీ శాఖ అధికారులు తమ భూములను స్వాధీనం చేసుకునే ప్రయత్నం చేస్తున్నారని ఎంఎల్ సి దృష్టికి తీసుకెళ్లారు. ఈ అంశంపై ఎంఎల్‌సి స్వయంగా పర్యవేక్షణ జరిపి ఫారెస్ట్ అధికారులతో మాట్లాడి రైతుల హక్కులను కాపాడాలని గట్టి సూచనలు చేశారు. అవసరమైతే, కేంద్ర అటవీ శాఖ మంత్రితో కలసి సమస్యను పరిష్కరిస్తామని, రైతులకు న్యాయం చేసేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఎంఎల్‌సి ఎన్నికల నేపథ్యంలో నరేందర్ రెడ్డి కోసం ప్రతిపాదించిన ఓట్లలో ప్రాధాన్యత ఇవ్వాలని, పట్టభద్రులను కోరారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు రాచకొండ కృష్ణ, సముద్రాల రాజన్న చౌదరి, శ్రీనివాస్ శంకర్ గౌడ్, సదశివ్, మాజీ సర్పంచ్ చంద్రమౌళి, రైతులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# డిజిటల్ బోధనపై ఉపాధ్యాయులకు అవగాహన

మండల విద్యాధికారి చిన్నయ్య



**ప్రజాపక్షం/దండేపల్లి :**ప్రతి ఉపాధ్యాయుడు డిజిటల్ బోధనపై అవగాహన పెంచుకోవడం అవసరమని మండల విద్యాధికారి చిన్నయ్య సూచించారు. మంగళవారం దండేపల్లి ఉన్నత పాఠశాలలో జరిగిన జన్నారం, దండేపల్లి, లక్షెట్టిపేట మండలాల భౌతిక, రసాయన శాస్త్ర ఉపాధ్యాయుల కాంప్లెక్స్ సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వం ప్రతి పాఠశాలకు మూడు ఐఎఫ్‌పి (ఇంటరాక్టివ్ ఫ్లాట్ ప్యానెల్) బోర్డులు అందజేసిందని, ఉపాధ్యాయులు వీటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. విద్యార్థులకు సాంకేతికత ఆధారిత బోధన అందించడంతో వారిలో ఆసక్తి పెరగడమే కాకుండా, భవిష్యత్తులో అన్ని రంగాల్లో రాణించే అవకాశం ఉంటుందని వివరించారు. సమావేశంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మురళీధర్, వరలక్ష్మి , శిక్షకులు సతీష్, శ్రీకాంత్, అంకూస్, వినోద్ తదితరులు పాల్గొన్నారు. ఉపాధ్యాయులకు డిజిటల్ బోధన పద్ధతులపై అవగాహన కల్పించారు.

## రోడ్డు ప్రమాదం కేసులో నిందితులకు ఆరు నెలల జైలు శిక్ష

**ప్రజాపక్షం/లక్ష్మ ణచందా:**లక్ష్మ ణచందా మండలంలోని వడ్యాల్ గ్రామ శివారులోని సరస్వతి కెనాల్ బ్రిడ్జి వద్ద 23.11.2016 నాడు ఆటో డ్రైవర్ షేక్ ఇమ్రాన్,షేక్ సోఫీలు అజాగ్రత్తగా అతివేగంగా నడుపుతూ ఎదురెదురుగా వచ్చి ఆటోలు ఢీకొనడం జరిగింది.ఇట్టి ప్రమాదంలో బొచ్చు రాజవ్వ(వడ్యాల్),నిమ్మల గోదావరి (లక్ష్మ ణచందా) అను ఇద్దరు మహిళలకు తీవ్రమైన గాయాలు కావడంతో లక్ష్మ ణచందా పోలీసులు ఇట్టి ప్రమాదంపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేసి చార్జిషీట్ చేయడం జరిగింది.ఇట్టి కేసులో అడిషనల్ పీపీ దేవేందర్ ముఖ్యమైన సాక్షులను ప్రవేశపెట్టి కేసు రుజువు చేయడంతో ప్రథమ శ్రేణి న్యాయమూర్తి ఆర్ అజయ్ కుమార్ ఇద్దరు ఆటో డ్రైవర్లు అయినటువంటి షేక్ ఇమ్రాన్,షేక్ సోఫీ లకు ఆరు నెలల జైలు శిక్షతో పాటు జరిమానా విధించడం జరిగింది.

# నర్సరీ పెంపకం పై పిడి విజయలక్ష్మి సమావేశం..



**ప్రజాపక్షం/లోకేశ్వరం :**మండల కార్యాలయంలోని నర్సరీ పెంపకం పై మొబైలైజేషన్ ఉపాధి కార్యక్రమంలో సమావేశం ఏర్పాటు చేశారు.పిడి విజయలక్ష్మి మాట్లాడుతూ నర్సరీలలోని మొక్కలు వర్షాకాలానికి అందేలా చూసుకోవాలని తెలియజేస్తూ మరిని సలహాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో హెచ్ ఆర్ మేనేజర్ సుధాకర్ ఎంపిడిఒ వెంకట రమేష్ ఎంపిఒ సోలామన్ రాజ్,ఎపిఒ జగన్ పంచాయతీ సెక్రటరీలు టిఎలు పాల్గొన్నారు.

# కాగితపు రహిత ఉత్తర ప్రత్యుత్తరాలలో ముందుండాలి

బెల్లంపల్లి ఏరియా జిఎం శ్రీనివాస్



**ప్రజాపక్షం /రెబ్బెన :**కాగితపు రహిత ఉత్తర ప్రత్యుత్తరాలతో బెల్లంపల్లి ఏరియా ముందుండాలని బెల్లంపల్లి ఏరియా జనరల్ మేనేజర్ ఎం. శ్రీనివాస్ అన్నారు. మంగళవారం గోలేటి టౌన్షిప్ జిఎం కార్యాలయం కాన్ఫరెన్స్ హాల్లో ఐటీ విభాగం ఆధ్వర్యంలో శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిఎం శ్రీనివాస్ హాజరై మాట్లాడారు. ప్రపంచంలోని పలు రంగాలు పరిశ్రమలు సాంకేతికతను సద్వినియోగం చేసుకొని అభివృద్ధి దిశగా దూసుకుపోతున్నాయని అన్నారు. కాగితపు రహిత ఉత్తర ప్రత్యుత్తరాలలో బెల్లంపల్లి ఏరియా ముందుండాలని అధికారులకు సూచించారు. అధికారుల సందేహాలను కార్పొరేట్ ఐటి అధికారులు నివృత్తి చేశారు. ఏప్రిల్ నుండి సింగరేణి వ్యాప్తంగా పేపర్ లెస్ ప్రక్రియ అమలు కానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఒటు జిఎం కె. రాజమల్లు, పిఒ ఎం నరేందర్, పర్సనల్ మేనేజర్ ఆర్ తిరుపతి, ఐటి ఇన్చార్జి ముజీబ్, ఐటీ కార్పోరేట్ అధికారులు హరి ప్రసాద్, కిరణ్ కుమార్, శంకర్, రమ్య లతోపాటు తదితరులు పాల్గొన్నారు.

## మామడలో ప్రజాపాలన సేవా కేంద్రం..



**ప్రజాపక్షం/మామడ:**సమగ్ర కుటుంబ సర్వే లో పాల్గొననివారి వివరాలను నమోదు చేసుకునేందుకు మామడ మండలంలోని ఎంపిడిఓ కార్యాలయంలో ప్రత్యేకంగా ప్రజాపాలన సేవ కేంద్రం ఏర్పాటు చేశామని ఎంపిడిఓ సుశీల్ రెడ్డి తెలిపారు.ప్రభుత్వం నిర్వహించిన సమగ్ర కుటుంబ సర్వేలో వివరాలు ఇవ్వనివారి కోసం ప్రభుత్వం అవకాశం కల్పించిందన్నారు.ఈ నెల 28వ తేదీ వరకు వివరాలు నమోదు చేసుకోవాలని సూచించారు.

## విద్యార్థులకు ఉపకరణాల ద్వారా బోధించాలి..



**ప్రజాపక్షం/సోన్:**సోన్ మండల కేంద్రం లోని ప్రభుత్వ పాఠశాలలో విలీన విద్య వనరుల కేంద్రాన్ని సమన్వయకర్త ప్రవీణ్ కుమార్ సందర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని ప్రత్యేక అవసరాలు గల పిల్లలను అందరిని సర్వే లో గుర్తించాలని,వారి వివరాలు పక్కగా నమోదు చేసుకోవాలని,వారికి అనసరమయ్యే ఉపకరణాలు,ప్రోత్సాపకాలు ఖచ్చితంగా అందించేటట్లు చూడాలని, అక్కడి విలీన విద్య వనరుల ఉపాధ్యాయురాలు సంధ్యారాణికి సూచించారు.విద్యార్థులు అందరికి ఉపకరణాల ద్వారా బోధించాలని,వారికి వారి దైనందిన జీవిత కార్యకలాపాలకు సంబంధించిన చిన్న చిన్న వ్యవహారాలు స్వయంగా చేసుకునేటట్లు నేర్పించాలని సూచించారు.కేంద్రంలో నిర్వహిస్తున్న వివిధ రిజిస్టర్లను తనిఖీ చేశారు.

## సెల్‌ఫోన్ల అప్పగింత



**ప్రజాపక్షం/నిజామాబాద్ ప్రతినిధి:**నగరంలోని 2వ టౌన్ పోగొట్టుకున్న పలువురికి మంగళవారం తిరిగి అప్పగించినట్లు ఎస్‌హెచ్‌ఓ యాసిర్ ఆరాఫత్ తెలిపారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని సీఐఈఆర్ ఫోర్టల్ ద్వారా 9 సెల్‌ఫోన్లు రికవరీ చేసినట్లు తెలిపారు. ఫోన్లు రికవరీ చేసిన కానిస్టేబుల్ రామును సిఐ శ్రీనివాస్‌రాజ్ అభినందించారు.

# హత్య కేసులలో తల్లీకొడుకులకు జీవిత ఖైదీ



**ప్రజాపక్షం/నిజామాబాద్ ప్రతినిధి :** రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం సృష్టించిన వరుస హత్య కేసులలో తల్లికొడుకుకు జీవిత ఖైదు శిక్ష విధిస్తూ జిల్లా జడ్జీ సునీత కుంచాల మంగళవారం తీర్పు వెలువరించారు. ఒకే కుటుంబానికి చెందిన ఆరుగురిని హత్య చేయగా వారిలో కవల పిల్లల హత్యపై విచారణ జరిపిన కేసులలో జిల్లా జడ్జి సునీత కుంచాల మాక్లూర్‌కు చెందిన మేడిద ప్రశాంత్, అతని తల్లి ఒడ్డెమ్మలకు కఠిన కారాగార జీవిత ఖైదు శిక్ష విధించారు. ఈ కేసుకు సంబంధించిన వివరాలిలా ఉన్నాయి. మాక్లూర్ మండలానికి చెందిన పూన ప్రసాద్ భార్య రమణి అతని ఇద్దరు చెల్లెలు శ్రావణి, స్వప్న, కవల పిల్లలు పూన చైత్రిక, బాబు చైత్రిక్‌లను ఆస్తి కోసం ఒకరికి తెలియకుండా ఒకరిని మొత్తం ఆరుగురిని తల్లి ఇతరులతో సహాయంతో అతి కిరాతకంగా చంపి అద్దెకు తెచ్చుకున్న కారులో శవాలను వివిధ ప్రదేశాలలో పడేవశారు. అందులో భాగంగా చైత్రిక్ శవాలను వివిధ ప్రదేశాలలో పడవేశారు. ఈ కేసులో ఆర్మూర్ ఏసీపీ కేసులను విచారించిన సిఐలు గోవర్ధన్‌రెడ్డి కె.శ్రీధర్ రెడ్డి, సాక్షులను కోర్టులో ప్రవేశపెట్టిన మెండోరా ఎస్సై నారాయణ, కోర్టు కానిస్టేబుల్ నరేష్‌ను జిల్లా సిపిసింధూ శర్మ అభినందించారు. నిందితులపై మిగతా నాలుగు హత్య కేసులలో వివిధ కోర్టులలో విచారణ కొనసాగుతుందని డిసిపితెలిపారు.

# వ్యర్థాలతో విద్యార్థులకు దుర్వాసన




**ప్రజాపక్షం/తిర్యాణి;**తిర్యాణి మండల కేంద్రంలోని స్థానిక జెడ్‌పి పాఠశాల వెనుక పడివేసిన వ్యర్థ పదార్థాలతో దుర్వాసన వస్తుండటంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పిడిఎస్‌యు జిల్లా ఉపాధ్యక్షుడు లెనిన్ పేర్కొన్నారు. ఈ విషయంపై మంగళవారం ఎంపిడిఓ కార్యాలయంలో వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా లెనిన్ మాట్లాడుతూ జడ్‌పి పాఠశాల వెనుక ప్రాంతంలో చికెన్ సెంటర్లు, ఫాస్ట్ ఫుడ్ సెంటర్ల యజమానులు తమ వ్యర్థాలను పాఠశాల చుట్టుపక్కల ప్రాంతాల్లో పడవేసేస్తున్నారని, ఆ వ్యర్థ పదార్థాలు కుల్లి దుర్వాసన రావడంతో విద్యార్థులు పాఠశాలలో చదువుకునే సమయంలో అనేక ఇబ్బందులకు గురవుతున్నారని అని అన్నారు. విద్యార్థులు పాఠశాలలో మంచి విద్యను పొందేందుకు అనువైన వాతావరణం అవసరమని, కానీ మండలంలోని పాఠశాలలో పరిస్థితి అందుకు భిన్నంగా ఉందని, పరిస్థితి ఇలాగే కొనసాగితే, విద్యార్థుల ఆరోగ్యం, మనోభావాలపై తీవ్ర ప్రభావం పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైన సంబంధిత అధికారులు వెంటనే స్పందించి పాఠశాల చుట్టుపక్కల ప్రాంతంలో పడివేసిన వ్యర్థాలను తొలగించి, శుభ్రత కోసం పర్యవేక్షణ చర్యలు చేపట్టాలి అని కోరారు.

# సామాజిక సేవలో జర్నలిస్టులు..




**ప్రజాపక్షం/ఎల్లారెడ్డిపేట:**మండలంలోని పదిర గ్రామం బ్రిడ్జివద్ద ప్రమాదకరంగా పలు పత్రికలలో వచ్చినా స్పందన కరువైంది.ఇటివల వాహనదారులు ఇక్కట్లపాలగుతున్నారు.పలుమార్లు గ్రామస్థులు ,ప్రజలు విన్నవించుకున్నా పలితం లేకపోయింది.దీంతో ఆర్అండ్‌బీ అధికారులు మరమ్మత్తులు చేస్తారని వాహనదారులు ఆశాజనకంగా ఉన్నారు. ప్రజాప్రతినిధులు కాని,అధికారులు తమదృష్టికి జర్నలిస్టులు వార్త కథనాలు వచ్చాయి.చాల కాలం తర్వాత శాశ్వత పరిష్కరం కోసం సామజిక సేవలో జనం కోసం జర్నలిస్టులు పని చేస్తారని అనుకున్నట్టుగానే చేశారు.దీనికి తోడు పాత్రికేయుడు షరీఫ్ సహకారంతో కంకర,సిమెంట్,ఇసుకతో భారి గుంతను పూడ్చారు.ప్రెస్ క్లబ్ అద్యక్షులు గౌరిశంకర్ అద్వర్యంలో పాత్రికేయులు నడుంచుట్టారు.ప్రతి ఒక్కరి సహకారంతో భారికేడ్ అడ్డుగా పెట్టి శ్రమదానం చేశారు.కార్యక్రమంలో (వెలుగు) శ్యామంతుల అనీల్ ప్రజాపక్షం ప్రతినిధి జగదీశ్వర్,ముత్తయ్యగౌడ్,(మనతెలంగాణ) బాబ్జీ(నమస్తే తెలంగాణ)కులేరి కిశోర్, విజయ్‌బాబు,నెత్తెట్ల సురేష్,సన్నీ,రవికాంత్ గౌడ్ ,మొయిజ్,అందెకృష్ణ తదీతరులున్నారు.ఇప్పటికైన అధికారులు తేరుకుని స్పందించి ప్రజాసమస్యలపై దృష్టి పెట్టాలని, ప్రభుత్వాన్ని ప్రజలు కోరుతున్నారు.

# ఆలయ పరిసర ప్రాంతాలను పరిశీలించిన టౌన్ సిఐ



**ప్రజా పక్షం/వేములవాడ :** వేములవాడలో 25 నుండి 27 వరకు నిర్వహించే మహాశివరాత్రి జాతర నేపథ్యంలో శ్రీరాజరాజేశ్వర స్వామి వారి ఆలయంతో పాటు పరిసర ప్రాంతాలను మంగళవారం ఆలయ ఈ ఈ రాజేష్ గారితో కలిసి టౌన్ సీఐ వీరప్రసాద్ సిబ్బందితో కలిసి పరిశీలించారు. ఎస్పి అఖిల్ మహాజన్ ఆదేశాల మేరకు భద్రతా నేపథ్యంలో పరిసర ప్రాంతాలను పరిశీలించినట్లు తెలిపారు. శివరాత్రికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా, అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రణాళికతో ముందుకు వెళుతున్నట్లు పేర్కొన్నారు.మెయిన్ టెంపుల్, లడ్డు కౌంటర్, ఉచిత టిఫిన్, ఉచిత అన్నదానం, పార్కింగ్, క్యూలైన్స్, కోడె క్యూలైన్, కళ్యాణకట్ట, ఆలయంతో పాటు పరిసర ప్రాంతాలను వేములవాడ టౌన్ ఇన్స్పెక్టర్ వీరప్రసాద్ పరిశీలించారు. ఆయన వెంట డి ఈ మైపాల్ రెడ్డి, ఎఇ రామ్ కిషన్ రావు, ఆలయ అధికారులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## స్పందన కార్యక్రమాన్ని సద్వినియోగం : ఎమ్మార్వో..

**ప్రజాపక్షం/లోకేశ్వరం:**లోకేశ్వరం మండలంలోని మండల రెవెన్యూ కార్యాలయంలో ప్రతి మంగళవారం జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం స్పందన గ్రీవెన్స్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది.అని ఈ కార్యక్రమంలో భాగంగా మండల అధికారులు ఎంపీడీవో రమేష్ ఎస్ఐ అశోక్,డిటి రవీందర్,ఆర్ఐ బాలకిషన్ పాల్గొనడం జరుగుతుందని మండల ప్రజలు భూతగాదాలు తదితర సమస్యలపై ఎమ్మార్వో దృష్టికి తీసుకు వెళ్తే పరిష్కార దిశగా సమస్యలను స్పందన కార్యక్రమం ద్వారా పరిష్కరించేందుకు కృషి చేస్తామని తెలియజేశారు.

## కేదారేశ్వర ఆశ్రమంలో 22 నుంచి మహా శివరాత్రి మహోత్సవం

**ప్రజాపక్షం / నందిపేట్ :**నందిపేట్ మండల కేంద్రంలోని కేదారేశ్వర ఆశ్రమంలో ఈనెల 22 నుంచి 27 వరకు మహా శివరాత్రి మహోత్సవం నిర్వహించనున్నట్లు ఆశ్రమ కమిటి తెలిపింది. ఈసందర్భంగా హంపి విరూపాక్ష విద్యారణ్య భారతి స్వామి శంకరాచార్య చేతుల మీదుగా మహా రుద్రాభిషేకం, లక్ష పదహారు రుద్రాక్షలు పూజలు చేసి 27న మహారాజ్ రాములు పంచుతారని కమిటి తెలిపింది. 26న శివరాత్రి పర్వదినాన లక్ష దీపోత్సవం ఉంటుందని రోజు అన్నదాన సత్రం ఉంటుందన్నారు.

## తెలంగాణ ఉద్యమ కారులకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలి

* తెలంగాణ ఉద్యమకారుల ఫోరం జిల్లా అధ్యక్షులు వెంగళ శ్రీనివాస్.

**ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల ప్రతినిధి:** తెలంగాణ రాష్ట్రం కోసం ఉద్యమించిన ఉద్యమకారులకు మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని తెలంగాణ ఉద్యమకారుల జిల్లా ఫోరం అధ్యక్షులు వెంగళ శ్రీనివాస్ ప్రభుత్వాన్ని కోరారు. శ్రీనివాస్ ఆధ్వర్యంలో మంగళవారం సిరిసిల్ల ప్రెస్‌క్లబ్‌లో సమావేశం నిర్వహించి పోస్టు కార్డు ద్వారా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న అసెంబ్లీ సమావేశాలలో ఉద్యమకారులకు 250 గజాల స్థలాన్ని కేటాయించాలన్నారు. ఉద్యమ కారులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి గుర్తింపు కార్డులు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉద్యమకారులు ఆకునూరి శంకరయ్య, వెంగల లక్ష్మణ్, కుంబాల మల్లారెడ్డి, కొండ శంకర్, కొక్కుల ఆంజనేయులు, బింగి ఇజ్జగిరి కోల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## వేసవిలో వన్య ప్రాణుల సంరక్షణకు చర్యలు...




**క్షజాపక్షం/ వీర్నపల్లి:**వేసవి కాలంలో వన్య ప్రాణుల సంరకొరకు తీసుకొవలసిన జాగ్రత్తల గురించి మంగళవారం రోజున ఫారెస్ట్ రేంజ్ ఆఫిసర్ శ్రీహరి ప్రసాద్ తమ సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ సందర్బంగా వారు వీర్నపల్లి మరియు అల్మాస్‌పూర్ సెక్షన్ పరిధిలో గల అటవీ ప్రాంతాన్ని, ప్లాంటేషన్స్, నర్సరీలను సందర్శించారు. వేసవి కాలంలో అధిక వేడి కారణంగా మంటలు చెలరేగే ప్రమాదం ఉంటుందని, అలాగే వన్యప్రాణుల దాహార్తి కొరకు అందుబాటులో ఉండే నీటి వనరులను ఏ విధంగా వినియోగించుకోవాలనే అంశాల పైన క్షేత్ర స్థాయి సిబ్బందికి వివరించారు. ఈ కార్యక్రమంలో అటవీ సెక్షన్ అధికారులు పి. భూలక్ష్మి, పద్మలత, బీట్ ఆఫిసర్ సతీష్, కిరణ్, బేస్ క్యాంప్ సిబ్బంది పాల్గోన్నారు.

# ప్రభుత్వ లక్ష్యాలను అధికారులు కట్టుదిట్టంగా అమలు చేయాలి

### ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి



**ప్రజాపక్షం/జనగామ ప్రతినిధి:** ప్రభుత్వ లక్ష్యాలను అధికారులు కట్టుదిట్టంగా అమలు చేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి అన్నారు. మంగళవారం రైతు బరోసా, నీటి వినియోగం, వేసవిలో తాగు నీటి సమస్య తదితర అంశాలపై కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వయించారు. ఈ సందర్భంగా శాంతికుమారి మాట్లాడుతూ వేసవిలో తాగునీటి సమస్యల లేకుండా చూడాలని, రబి పంట పొలాలకు సాతు నీరు ఇవ్వడం, విద్యుత్ సరఫరా, రేషన్‌కార్డు ధరఖాస్తుల ధృవీకరణపై దృష్టి పెట్టాలన్నారు. అధికారులు ఫీల్డ్ విజిట్ ముఖ్యమని, ఫీల్డ్ విజిట్ ద్వారానే సమస్యలు తెలుసుకొని వాటిని పరిష్కరిస్తామన్నారు. గత సంవత్సరం మార్చిలో అత్యధిక విద్యుత్ డిమాండ్ 15వేల 623 మెగావాట్లు కాగా ప్రస్తుతం ఫిబ్రవరిలోనే 17వేల మెగావాట్ల వినియోగం ఉందన్నారు. అవసరమైన మేరకు విద్యుత్ అందుబాటులోకి తీసుకురావాలని ఆదేశించారు. అదనపు విద్యుత్ పంపణీ తట్టుకునే విధంగా సబ్ స్టేషన్లు ఏర్పాటు చేసుకోవాలన్నారు. మిషన్ భగీరథ నీరు ప్రతి ఇంటికి అందే విధంగా చూసుకోవాలన్నారు. రైతు బరోసా వ్యవసాయ యోగ్యమైన భూమికి తప్పక అందించేట్లు చూడాలని, ప్రజాపాలన సందర్భంగా వచ్చిన ధరఖాస్తుల్ని సర్వ్వా చేయాలనానరు. అనేక విషయాలపై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి వివరించగా అనంతరం కలెక్టర్ రిజ్వాన్ బాష షేక్ మాట్లాడుతూ వ్యవసాయ రంగానికి, తాగు నీటికి ఇబ్బందులు లేకుండా చూస్తున్నామని, విద్యుత్ సరఫరాలపై అంతరాయం లేకుండా చూస్తున్నామన్నారు. జిల్లాలోని హాస్టల్స్, కేజిబివి, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ రెసిడెన్సియల్ పాఠశాలను పరిశీలించ సమస్యల్ని తెలుసుకొని వాటి పరిష్కారానికి కృషి చేస్తున్నామన్నారు. అనంతరం కలెక్టర్ అధికారులతో సమీక్ష నిర్వయించి దిశానిర్దేశం చేశారు. ఈ సమావేశంలో డిఏఓ రామారావు నాయక్, డీఎం సెస్ హతిరాం, ఈఈ శ్రీకాంత్, విద్యుత్ శాఖ ఎస్ఇ వేణుమాదవ్, మండల ప్రత్యేక అధికారులు పాల్గొన్నారు.

## భగత్‌సింగ్ విగ్రహ దాతకు ఘన సన్మానం



**ప్రజాపక్షం/జనగామ ప్రతినిధి:** భగత్‌సింగ్ విగ్రహ దాత 15వ వార్డు మాజీ కౌన్సిలర్ మారబోయిన పాండుకు భగత్‌సింగ్ యూత్ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా సన్మాణించారు. ఈ సందర్భంగా యూత్ వ్యవస్థాపక అధ్యక్షులు మంతెన మణికుమార్ మాట్లాడుతూ జనగామ పట్టణ అభివృద్ధిని ఆకర్షించే విధంగా సంజయ్‌నగర్ కూడలి వద్ద మారబోయిన పాండు ఆధ్వర్యంలో లవ్ జనగామ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. సంజయ్‌నగర్ చమాన్ పార్కును అభివృద్ధి చేయడంతో పాటు భగత్‌సింగ్ విగ్రహాన్ని ఏర్పాటు చేశారన్నారు. ఈ సందర్భంగా యూత్ తరుపున అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా మారబోయిన పాండు మాట్లాడుతూ ఒక కౌన్సిలర్‌గా వార్డు సమస్యలతో పాటు కూడళ్లను అభివృద్ధి చేయాలని, ఆహ్లాదంగా ఉంచాలనే లక్ష్యంతోనే నాలుగు వార్డులకు కేంద్రంగా ఉన్న సంజయ్‌నగర్ చమాన్‌ను అభివృద్ధి చేయడం జరిగిందన్నారు. భగత్‌సింగ్ యూత్ పట్టణ అధ్యక్షులు వంగ భీమ్‌రాజ్, కొయ్యడ రవి, సుదర్శన్, మల్యాల రాజు, మద్దెల కార్తీక్, భగవత్‌రెడ్డి, నరసింహులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలకు నిత్యావసర వస్తువులు అందజేత



**ప్రజాపక్షం/రాయపర్తి:** మండలం లోని కొలను పల్లి గ్రామానికి చెందిన వంగాల యాకాంత, కొత్తూరు గ్రామానికి చెందిన ఆకారపు సోమక్క, వెంకటేశ్వర పల్లి గ్రామానికి చెందిన మంద పద్మ టిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు ఇటీవల అనారోగ్యాలతో మరణించగా మంగళవారం బాధిత కుటుంబాలను శ్రీరాజరాజేశ్వరి ఫార్ఛ్యూన్ ఇన్ఫ్రా డెవలపర్స్ అధినేత, బిఆర్ఎస్ జిల్లా నాయకులు పరుపాటి శ్రీనివాస్ రెడ్డి పరామర్శించి నిత్యవసర వస్తువులు అందజేశారు. అనంతరం మైలారం గ్రామానికి చెందిన గబ్బెట అనిల్ అనారోగ్యంతో తొర్రూరు పట్టణంలోని మెడికేర్ హాస్పటల్లో చికిత్స పొందుతుండగా వైద్య ఖర్చుల నిమిత్తం బాధిత కుటుంబానికి 10,000 రూపాయలను అందజేశారు. మెరుగైన వైద్యం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి, మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, ఫౌండేషన్ ప్రతినిధులు లేతకుల మహేందర్ రెడ్డి, కోలా సంపత్, ఎల్లస్వామి, కర్ర రవీందర్ రెడ్డి, కందికట్ల స్వామి, గూబ యాకయ్య, చిట్యాల వెంకన్న, తోట నర్సింంగ,పాలేపు శ్రీనివాస్, తాటికాయల భాస్కర్, చిప్ప శ్రీను, కందికట్ల శ్రీనివాస్, బీమని యాదగిరి, శ్రీనివాస్, కొండా భాస్కర్, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరు భక్తి భావాన్ని పెంపొందించుకోవాలి

### కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి ఇన్‌చార్జి ఝాన్సీ రెడ్డి



**ప్రజాపక్షం/రాయపర్తి:** ప్రతి ఒక్కరు భక్తి భావాన్ని పెంపొందించుకోవాలని కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జి హనుమాండ్ల ఝాన్సీరాజేందర్ రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని కొండూరు గ్రామంలో ఎల్లమ్మ తల్లి, రావుల తండా గ్రామంలో దుర్గమ్మ తల్లి పండుగ ఉత్సవాలలో పాల్గొని భక్తులతో కలిసి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అమ్మవారికి ప్రత్యేక అభిషేకం, అర్చనలు చేసి, గ్రామ ప్రజలతో కలిసి పండుగలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఝాన్సీరాజేందర్ రెడ్డి మాట్లాడుతూ దైవారాధనతోనే మానసిక ప్రశాంతత లభిస్తుందని అన్నారు. దుర్గమ్మ తల్లి అనుగ్రహం మన అందరికీ లభించాలని కోరుకుంటున్నాను. ఇలాంటి ఆధ్యాత్మిక వేడుకలు మన సంస్కృతి సంప్రదాయాలను మరింత గొప్పగా నిలబెడతాయనీ, దేవతామూర్తుల పూజల ద్వారా మనశ్శాంతి పెరుగుతుంది. కుటుంబాలలో ఐక్యత, ఆనందం ఏర్పడుతుందనీ అన్నారు. గ్రామ అభివృద్ధికి మనమందరం కలిసికట్టుగా పనిచేయాలనీ అన్నారు. గ్రామ అభివృద్ధికి తన వంతు సహాయం చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జాటోత్ హమ్యా నాయక్, మండల అధ్యక్షుడు ఈదులకంటి రవీందర్ రెడ్డి, టిపిసిసి మాజీ కార్యదర్శి బిల్లా సుధీర్ రెడ్డి, వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సరికొండ కృష్ణారెడ్డి, పాలకుర్తి సోమనాథ ఆలయ చైర్మన్ కృష్ణమాచార్యులు, పెండ్లి మహేందర్ రెడ్డి, యూత్ అధ్యక్షుడు కళ్యాణ్, ఆకుల సురేందర్ రావు, రెంటాల గోవర్ధన్ రెడ్డి, ఈరెడ్డి నర్సింహా రెడ్డి, చిర్ర మల్లయ్య, ఉల్లెంగుల నర్సయ్య, ఎండి అఫ్రోజ్, ఎండి నయీమ్, ఎండి మహిముద్, గుగులోత్ యాకూబ్, గారె బిక్షపతి, గుగులోత్ విజయ్, తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా గెలిపించండి

**ప్రజాపక్షం/టేకుమట్ల:** వరంగల్, ఖమ్మం, నల్లగొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎమ్మెల్సీగా గెలిపించాలని మండలంలోని కేజీబీవీ పాఠశాలలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి సంగంరెడ్డి సుం దర్ రాజ్ యాదవ్ మంగళవారం ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో పని చేస్తున్న ఉపాధ్యాయులను కలిసి తమకు మొదటి ప్రాధాన్య ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఆయన మాట్లాడుతూ, ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాటాలు చేస్తానని అన్నారు. ఎమ్మెల్సీ అభ్యర్థి సంగంరెడ్డి సుందర్ రాజ్ యాదవ్ కు మండల బిఆర్ఎస్ పార్టీ తరఫున మద్దతు తెలిపి ఘనంగా శాలువాతో సన్మానించారు. బిఆర్ఎస్ మండల అధ్యక్షులు సట్ల రవి గౌడ్, చిట్యాల మాజీ జెడ్పిటిసి గొర్రె సాగర్, వైస్ ఎంపీపీ పోతనవేణి ఐలయ్య, మాజీ ఎంపిటిసి ఆది రఘు, మాజీ సర్పంచులు ఉద్దమారి మహేష్, బిళ్ళకంటి ఉమేందర్ రావు, రాజేందర్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## అంజయ్య గుప్తా మృతి వ్యాపారవర్గానికి తీరని లోటు



**ప్రజాపక్షం/జనగామ ప్రతినిధి:** జనగామ పట్టణానికి చెందిన ప్రముఖ వ్యాపారి చిట్టిమల్లె అంజయ్య గుప్తా మృతి వ్యాపార వర్గానికి తీరణి లోటని సిపిఎం జనగామ జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి అన్నారు. చిట్టిమల్లె అంజయ్య గుప్తా మంగళవారం మృతి చెందగా సిపిఎం ఆధ్వర్యంలో ఉదయం పార్థివ దేహాన్ని సందర్శించి నివాళ్లు అర్పించారు. మోకు కనకారెడ్డి మాట్లాడుతూ గత50 సంవత్సరాలుగా ఫర్టిలైజర్ షాపులు నిర్వయిస్తూ జనగామ ప్రాంత రైతులకు విశేష సేవలు అందించారన్నారు. రైతుల పంట పొలాలకు మేలైన సరుకులు ఇవ్వడంతో పాటు అధిక దిగుబుడుల కోసం అనేక సలహాలు ఇచ్చేవారని, మే లిరకమైన విత్తనాలు, ఎరువులు అందించడంతో అంజయ్య చేసిన కృషి రైతు లోకం మరువలేరన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఇర్రి ఆహాల్య, జిల్లా కమిటీ సభ్యులు బూడిద గోపి, పట్టణ కార్యదర్శి జోగు ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## వంగర గురుకులం తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



**ప్రజాపక్షం/భీమదేవరపల్లి:** భీమదేవరపల్లి మండలం వంగర బాలికల గురుకులాన్ని హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మంగళవారం సాయంత్రం తనిఖీ చేసారు. వంట గది, స్టోర్ రూమ్, తరగతి గదులు, మరుగుదొడ్లు పరిశీలించారు. విద్యార్థులకు అందిస్తున్న భోజనం వివరాలు అడిగి తెలుసుకున్నారు. స్టడీ అవర్స్‌లో చదువుకుంటున్న విద్యార్థులతో మాట్లాడారు. విద్యార్థుల వద్ద ఉన్న పుస్తకాలను తీసుకొని సిలబస్‌లోని ప్రశ్నలు అడిగి సమాధానాలు రాబట్టారు. రాత్రి గురుకులంలో బస చేయగా మౌళిక సదుపాయాలు, సమస్యలను పాఠశాల ప్రిన్సిపాల్ ఆఫ్రిన్ జిల్లా కలెక్టర్‌కు దృష్టికి తీసుకువెళ్లారు. నేడు గ్రామంలో పర్యటించి పలు అభివృద్ధి పనులు పరిశీలించనున్నారు.

## ఉపాధ్యాయులు సాంకేతిక అంశాలపై దృష్టి పెట్టాలి




**ప్రజాపక్షం/వాజేడు:** ఉపాధ్యాయులు సాంకేతిక అంశాలపై దృష్టి పెట్టాలని ములుగు జిల్లా విద్యాశాఖ ఏఎంఓ మల్లారెడ్డి అన్నారు. ములుగు జిల్లా వాజేడు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరుగుతున్న ఇంటర్ ఆక్టివ్ ఫ్లాట్ ప్యానెల్ ట్రైనింగ్ లో పాల్గొన్న మల్లారెడ్డి ఐదు మండలాల వాజేడు, వెంకటాపురం, కన్నాయిగూడెం, ఏటూరు నాగారం, మంగపేట ఉపాధ్యాయులకు మంగళవారం సూచనలు చేశారు. రానున్న రోజుల్లో ఇంటర్నెట్ అనుసంధానంగా జరుగుతుందని దానికి అనుగుణంగా ఉపాధ్యాయులు శాస్త్ర సాంకేతిక అంశాలపై దృష్టి పెట్టాలని సూచించారు. శిక్షణ కేంద్రంలో ఇచ్చే సూచనలు పాఠశాలలో పాటించి విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని సూచించారు. విద్యార్థులకు పాఠాలు చక్కగా అర్థమవుతాయని ఉపాధ్యాయులకు పనిభారం తగ్గుతుందని, ఉపాధ్యాయులు ఈ శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అలాగే ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారి తేజావత్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, ఐఎఫ్‌పి విద్యార్థులకు ఉపయోగకరం, ఇంటరాక్టు ఫ్లాట్ ప్యానెల్ విద్యార్థులకు చాలా ఉపయోగకరమని అన్నారు. ఇంటర్ యాక్ట్ ఫ్లాట్ ప్యానెల్ వినియోగం నిర్వహణ అనే అంశంపై ఉపాధ్యాయులకు శిక్షణ ఇచ్చారు. ఈ ఫ్లాట్ ప్యానెల్ లో విద్యార్థులకు అభ్యసన సులభం అవుతుందని ఎంఈఓ అన్నారు. ఉపాధ్యాయులకు బోధన సులభం అవుతుందని సమయం వృధా కాకుండా తక్కువ సమయంలో ఎక్కువ అంశాలను ఫ్లాట్ ప్యానెల్ ద్వారా విద్యార్థులకు అందించవచ్చు అన్నా రు. ఫ్లాట్ ప్యానెల్ ద్వారా ఉపాధ్యాయులకు సమయం మిగులుతుందని ఈ అదనపు సమయాన్ని విద్యార్థుల అభివృద్ధికి ఉపయోగపడుతుంది అన్నారు. ఎటువంటి సందేహాలు లేకుండా ఉపాధ్యాయులు రిసోర్స్ పర్సన్స్ ద్వారా పూర్తి సమాచారాన్ని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హిందీ రిసోర్స్ పర్సన్ లు పొరిక స్వరూప్ సింగ్, జాకీర్, అలీ, లకావత్ బాలాజీ, బి.అశోక్, బి.రమేష్, యన్.సుజాత, ఐదు మండలాలు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.